# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :305 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 09-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## బిజెపి ఆదేశాలతో పనిచేస్తున్న జగన్, కెసిఆర్

హైదరాబాద్, పాలనాపరంగా కాంగ్రెస్.. భారాస మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. భారాస నేతలు ఏనాడూ సచివాలయానికి రాలేదని.. కేవలం వారి ఇళ్ల నుంచే పరిపాలన కొనసాగించారని ఎద్దేవా చేశారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'భాజపా ఆదేశాలతోనే ఏపీ సీఎం జగన్, భారాస అధినేత కేసీఆర్ పనిచేస్తున్నారు. వ్యాపారులను కేసీఆర్, కేటీఆర్ అయోమయానికి గురిచేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఉండదని పారిశ్రామికవేత్తలను భయపెడుతున్నారు. తెలంగాణ అభివృద్ధి చెందొద్దని కేసీఆర్, జగన్ కుట్రలు చేస్తున్నారు. వారి ఎత్తుగడలను తిప్పికొడతాం. ఎమ్మెల్యేలను నిలబెట్టుకునేందుకు భారాస నేతలు డ్రామాలు ఆడుతున్నారు. 20 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోపే ఈ 20 మందిని పార్టీలోకి తీసుకుంటాం' అని తెలిపారు.

# పార్లమెంట్ వేదికగా బ్లాక్ పేపర్ అసలేంటీ వార్..?



న్యూఢిల్లీ,పార్లమెంట్ (పార్లమెంట్) బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో వైట్, బ్లాక్ పేపర్ల వార్ మొదలైంది. దేశ ఆర్థిక స్థితిగతులపై అధికార, విపక్ష పార్టీలు నేడు పార్లమెంట్‌లో వైట్, బ్లాక్ పేపర్లను సమర్పించేందుకు సిద్ధమయ్యాయి. తన పదేళ్ల పాలనపై కేంద్రం అధికార బీజేపీ గురువారం పార్లమెంట్‌లో 'వైట్‌పేపర్' (వైట్ పేపర్)ను ప్రవేశపెట్టబోతోంది. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సాధించిన విజయాలను జాబితా చేస్తూ శ్వేతపత్రం విడుదలకు సిద్ధమైంది. ఫిబ్రవరి 1న తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ శ్వేతపత్రాన్ని సమర్పిస్తామని ప్రకటించారు. 2014 ముందు వరకు, ఆ తర్వాత దేశ ఆర్థిక పరిస్థితి మధ్య తేడాను వెల్లడించే ఉద్దేశంతో దీనిని పార్లమెంట్ ఉభయసభల ముందు ఉంచుతామన్నారు. దాని ద్వారా గత పాలనలో లోపాలను ఎత్తిచూపడమే తమ లక్ష్యమని చెప్పారు.బీజేపీకి పోటీగా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కూడా బరిలోకి దిగింది. గత పదేళ్ల మోదీ ప్రభుత్వ పనితీరుపై శ్వేతపత్రాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ 'బ్లాక్ పేపర్' (బ్లాక్ పేపర్) ప్రవేశ పెట్టబోతోంది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఈ బ్లాక్ పేపర్‌ను సభ ముందుకు తీసుకెళ్తారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పదేళ్ల నరేంద్ర మోదీ పాలన వైఫల్యాలను ఎత్తిచూపే ఉద్దేశంతో బ్లాక్‌పేపర్‌ను పార్లమెంట్ ఉభయ సభల ముందు ఉంచారు. బీజేపీ హయాంలో పెరిగిన ధరలు, నిరుద్యోగం తదితర అంశాలు బ్లాక్ పేపర్(బ్లాక్ పేపర్)లో వివరించబడ్డాయి.

# ఆరు గ్యారంటీలను సకాలంలో అమలు చేస్తాం: గవర్నర్ తమిళిసై

హైదరాబాద్: నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, యువత బలిదానాలు, విద్యార్థుల అలుపెరగని పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ (గవర్నర్ తమిళిసై) అన్నారు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వారందరికీ తమ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలించడమే తమ లక్ష్యమని తెలిపారు. శాసన సభ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. మహాకవి కాళోజీ మాటలతో ప్రసంగాన్ని. 'ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కోసం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉంది. అందులో రెండు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశాం. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 15 కోట్ల మంది మహిళలు బస్సు రవాణా సదుపాయాన్ని ఉపయోగించుకున్నారు. త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తుంది.ప్రజాపాలన విజయవంతంగా నిర్వహించబడింది. వివిధ వర్గాల ప్రజల నుంచి 1.28 కోట్లకుపైగా దరఖాస్తులు అందాయి. నిర్దిష్ట సమయంలో ఆరు హామీలను అమలు చేస్తాం. మహాలక్ష్మి పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్‌ను అందిస్తాం. కొత్తగా ఏర్పాటు చేసిన టీఎస్‌పీఎస్సీ ద్వారా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. పాలమూరు-రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టల నుంచి విద్యారంగం వరకు తెలంగాణలోని వివిధ రంగాలు తమ భవిష్యత్ ప్రణాళికలో ఉన్నాయి. హైదరాబాద్ గత వైభవాన్ని పునరుద్ధరించాలని, అదే సమయంలో రాష్ట్రమంతటా అభివృద్ధిని వికేంద్రీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకతను రూపొందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలపై భారం మోపకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను నివృత్తి చేయడమే ప్రభుత్వానికి తక్షణ సవాలు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, నిర్వహణలో బాధ్యత, జవాబుదారీతనాన్ని అవలంబించడానికి ఈ బడ్జెట్‌లో ఒక సదావకాశం. రాష్ట్రంలో అత్యధిక జనాభాకు జీవనోపాధిని సమకూరుస్తున్న వ్యవసాయం వెన్నెముకగా ఉంది. ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం పోషించే కీలక పాత్రను గుర్తిస్తూ, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతు భరోసా, పంట రుణమాఫీ, పంట మార్పిడీ కార్యక్రమాలు, ఉద్యానవన అభివృద్ధి, నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ విద్యతో రైతాంగ సాధికారతను లక్ష్యంగా పెట్టుకున్నాం.నూతన ఎంఎస్‌ఎంఈ తీసుకురావడంతోపాటు ఎంఎస్‌ఎంఈలకు అందుబాటులోకి తీసుకురావడానికి, వారి ఇబ్బందులను అనుమతించడానికి



ఒక ప్రత్యేక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తాం. ఐటీ, ఫార్మా వంటి రంగాలకు ప్రభుత్వ సహకారం కొనసాగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో భాగంగా రూ.40 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలను సృష్టించడమే కాకుండా, సమాజంలోని అన్ని వర్గాలకు కనీస ధరలకే అందుబాటులోకి తేవడంపై దృష్టి సారించాం. ప్రతి కుటుంబం వేగవంతమైన డిజిటల్ అనుసరణ అవకాశాల ద్వారా వచ్చే ప్రయోజనం పొందేందుకు ఒక సార్వజనీన సమగ్ర డిజిటల్ అక్షరాస్యత అమలు చేస్తాం. హైదరాబాద్‌ను కృత్రిమ మేధస్సుకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. 50 నుంచి 100 ఎకరాల్లో ఏఐ సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రూ.2 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా మార్చనుంది.రాష్ట్రంలో నైపుణ్య విశ్వవిద్యాల యాలను ఏర్పాటు చేసింది. వేగంగా మారుతున్న జాబ్ మార్కెట్ డిమాండ్లకు తగిన పరిజ్ఞానం, నైపుణ్యంతో యువతను సన్నద్ధం చేస్తూ ఇవి ప్రతిభా కేంద్రాలుగా పనిచేస్తాయి. విద్యుత్ అవసరాలకు ప్రధానంగా రాష్ట్రం బొగ్గుపై ఆధారపడుతుంది. విద్యుత్ ఉత్పాదక వ్యయాన్ని తగ్గించడానికి అలాగే పర్యావరణ పరిరక్షణల లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛ ఇంధనపు వాటాను పెంచాల్సి ఉంటుంది. అధిక డిమాండ్లను తీర్చడానికి హరిత ఇంధనం అంటే సౌర, పవన, హైబ్రిడ్‌తో పాటు నిల్వ ఇంధనం వంటి అన్ని రకాల హరిత ఇంధనాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఒక సమగ్ర 'ఇంధన పాలసీ'తో ముందుకు రానుంది. హరిత ఇంధనం వాటాను మెరుగుపరిచి, 2030 సంవత్సరం నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.' అని గవర్నర్ తమిళిసాయి అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం ఉభయ సభలు రేపటి వాయిదా పడ్డాయి.

# అధికారంలోకి వచ్చినా అబద్ధాలు వీడని కాంగ్రెస్

హైదరాబాద్: అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ అబద్ధాలను వదలడం లేదని ఎమ్మెల్సీ కవిత (ఎమ్మెల్సీ కవిత) పేర్కొన్నారు. రాష్ట్ర గీతం గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సీఎం రేవంత్ ఒక్కసారి కూడా చెయ్యెత్తి జై తెలంగాణ అనలేదని. సింగరేణి ఉద్యోగ మేళా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యల నేపథ్యంలో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహం తనలా ఉందని సీఎం అంటున్నారని, తానూ తెలంగాణ ఆడబిడ్డనే కదా అని ప్రశ్నించారు. అయినా తెలంగాణ తల్లి విగ్రహం గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం ఏంటన్నారు.టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి తక్షణమే తొలగించాలని కవిత డిమాండ్ చేశారు. ఆయనపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయమై త్వరలో గవర్నర్‌ను కలుస్తామని చెప్పారు. మాజీ డీజీపీపై జ్యుడిషియల్ విచారణ జరపాలన్నారు. మహేందర్ రెడ్డిపై రేవంత్ రెడ్డి గతంలో దుర్భాషలాడారని గుర్తుచేశారు. టీఎస్‌పీఎస్సీలో ఆంధ్రా వ్యక్తిని సభ్యుడిగా నియమించారని. రాజకీయ నేపథ్యం ఉన్న పాల్వాయి రజనిని మెంబర్‌గా ఎలా నియమిస్తారు.రాష్ట్రంలో కరెంటు కోతలు మొదలయ్యాయని చెప్పారు. విద్యుత్ సంస్థల్లో ఆంధ్రప్రదేశ్ వాళ్లను డైరెక్టర్‌లుగా నియమించారని. చంద్రబాబు డైరెక్షన్‌లో తెలంగాణ ప్రభుత్వం నడుస్తున్నట్లు ఉందని. అర్హత లేని వారిని సలహాదారులుగా నియమించారని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీకి ఏపీ అడ్వైజర్



ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసును వాదించిన లాయర్లకు ప్రభుత్వం తరపున జీతాలిస్తున్నారని చెప్పారు.సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిందే కాంగ్రెస్ అని ఏర్పాటు. బీఆర్ఎస్ హయాంలో 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలిచ్చామని చెప్పారు. జీఎం స్థాయిలో చేయాల్సిన పనిని సీఎం గుర్తించారు. కొత్తగా 400 ఉద్యోగాలు ఇచ్చినట్లు అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తాము ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారని. సింగరేణిలో ఉద్యోగాల సంఖ్యను పెంచేందుకు గత బీఆర్ఎస్ సర్కార్ ప్రయత్నించిందని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో సింగరేణి ఉద్యోగాల్లో కోత విధించారని గుర్తుచేశారు.

# ఇక ఎప్పటికీ ఎన్డీయే కూటమిని వదలను...




న్యూఢిల్లీ,ఏలోనూ ఎక్కువ కాలం కొనసాగుతున్న బీహార్ కూటమి సీఎం, జేడీయూ నేత నితీశ్ కుమార్ (నితీష్ కుమార్) తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక ఎప్పటికీ ఎండియే కూటమిలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇప్పటికే రెండుసార్లు ఎన్డీయే కూటమిని వదిలేసి ఉండొచ్చని కానీ, ఇక ఎప్పటికీ అలా చేయనని చెప్పారు.నితీశ్ కుమార్ ఇటీవలే మహాకూటమిలోని ఆర్జేడీతో తెగతెంపులు చేసుకొని బీజేపీతో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం తొలిసారి ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మోదీతోపాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం నితీశ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.'బీహార్‌లో ఎన్డీయే కూటమితో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రజలకు సేవ చేయడమే మా ప్రాథమిక లక్ష్యం. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకుంటుందని నాకు పూర్తి విశ్వాసం ఉంది' అని ఆయన అన్నారు. 2013లో ఎన్డీయేతో తన బంధాన్ని తెంచుకోకముందు 1995 నుంచి బీజేపీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నితీశ్ గుర్తు చేసుకున్నారు.'2013లో నేను ఎన్డీయే కూటమితో బంధాన్ని తెంచుకున్నాను. అయితే అంతకంటే ముందు 1995 నుంచి 2013 వరకు మా జేడీయూ పార్టీ బీజేపీకి మిత్రపక్షంగానే వ్యవహరించింది. ఇప్పటిదాకా రెండుసార్లు ఎండియేను విడిచిపెట్టాను. ఇకపై అలా జరగదు. ఎప్పటికీ ఎండియే కూటమిని వదలను' అని స్పష్టం చేశారు. ఇకపై ఎప్పటికీ ఎన్డీఏ కూటమిలోనే కొనసాగుతోంది.

## భవనం కూలి ఐదురుగు కార్మికుల దుర్మరణం

చెన్నై, తమిళనాడులోని ఊటీ సమీపంలో లవ్‌డేల్‌లో బుధవారం భవనంలోని ఒక భాగం కూలిపోవడంతో ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న ఆరుగురు కార్మికులు మృతి చెందారు.చనిపోయిన వారిలో సకిల (30), సంగీత (35), భాగ్య (36), ఉమ (35),ముత్తులక్ష్మి (36),రాధ (38)లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యథాతథం...



ముంబై,ఫిబ్రవరి8: కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచింది. అంతా ఊహించినట్లుగానే రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. మంగళవారం ప్రారంభమైన ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం వెల్లడించారు. భారత వృద్ధిరేటు చాలా మంది విశ్లేషకుల అంచనాలను మించి నమోదవుతోందని దాస్ తెలిపారు. దేశీయం2గా ఆర్థిక కార్యకలాపాలు బలంగా ఉన్నాయన్నారు. ఆహార ధరల్లో అనిశ్చితి ప్రధాన ద్రవ్యోల్బణం పై ప్రభావం చూపుతోందని వివరించారు. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని లక్ష్యిత పరిధి అయిన నాలుగు శాతం లోపునకు తీసుకువచ్చే విషయంలో ఎలాంటి మార్పులేదన్నారు. 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి స్థిరంగా ఉంటుందని అంచనా వేశారు. వరుసగా 6వ సారి కీలకమైన రెపో రేటుని యథాతథంగా 6.50 శాతంగా కొనసాగించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో 'మోనిటరీ పాలసీ కమిటీ' నిర్ణయం తీసుకుంది. దీంతో గతేడాది ఏడాది ఏప్రిల్ నుంచి ఇదే రేటుని ఆర్బీఐ కొనసాగిస్తోంది. వృద్ధికి ఊతమివ్వడం, ద్రవ్యోల్బణం ఆర్బీఐ పరిధి దాటకుండా చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ చెప్పారు. రెపోరేటు విషయంలో సర్దుబాటు వైఖరిని పాటించాలని ఆరుగురు ఎంపీసీ సభ్యుల్లో ఐదుగురు అభిప్రాయ పడ్డారని చెప్పారు. ధరల పెరుగుదలను నిరంతరం పరిశీలించనున్నట్టు శక్తికాంత్ దాస్ చెప్పారు. కాగా 2024-25 మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించిన తర్వాత ఆర్బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక విధాన సమావేశం ఇదే కావడం గమనార్హం. డిసెంబరులో వినియోగదారుల ధరల సూచీ ద్రవ్యోల్బణం లేదా రిటైల్ ద్రవ్యోల్బణం 4 నెలల గరిష్ఠ స్థాయి 5.69 శాతంగా నమోదయ్యింది. పప్పులు, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలతో సహా వివిధ ఆహార పదార్థాల ధరలు పెరుగుదల ఇందుకు ప్రధాన కారణమయ్యింది.బ్యాంక్ నుంచి గృహరుణం సహా వివిధ రకాల లోన్‌లు తీసుకుని నెలనెలా ఇఎంఐ కడుతున్న రుణగ్రస్తులకు, కొత్తగా లోన్‌లు తీసుకోవాలని భావిస్తున్న వారి ఆశలపై ఆర్‌బీఐ నీళ్లు చల్లింది. గరిష్ట స్థాయిలో ఉన్న వడ్డీ రేట్లు దిగి వస్తాయోమే, ఇఎంఐ మొత్తం తగ్గుతుందేమోనని ఆశగా ఎదురు చూసిన ప్రజానీకానికి ఈసారి కూడా నిరాశ తప్పలేదు. అంతర్జాతీయంగా చూస్తే, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు కూడా వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయకుండా, పాత రేట్లనే కొనసాగిస్తున్నాయి. అమెరికా సెంట్రల్ బ్యాంక్ యూఎస్ ఫెడ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వంటి కీలక బ్యాంక్‌లు కీలక రేట్ల మీద 'స్టేటస్ కో' కొనసాగిస్తు న్నాయి. ఆ ప్రభావం ఆర్‌బీఐ మీద కనిపించింది. ఈ నెల 6న ప్రారంభమైన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్, ఈ రోజు ముగిసింది. పారిశ్రామిక రంగానికి సంబంధించి గ్రామీణ డిమాండ్‌లో మెరుగుపడుతోందని, పట్టణాల్లో బలంగా ఉందని దాస్ చెప్పారు. తయారీ రంగంలో మంచి గణాంకాలు కనిపిస్తున్నాయని వివరించారు. దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగున్నాయని, వృద్ధి రేటు అంచనాలను మించి నమోదవుతోందని శక్తికాంత దాస్ చెప్పారు. ఇదే ఒరవడి 2024-25 ఆర్థిక సంవత్సరం లోనూ కొనసాగుతుందని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో వృద్ధిరేటు 7 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ గవర్నర్ అంచనా వేశారు. ద్రవ్యోల్బణం గురించి కూడా ఆర్‌బీఐ గవర్నర్ మాట్లాడారు. దేశంలో ఆహార పదార్థాల ధరల్లో తీవ్రమైన మార్పులు ఉన్నాయని చెప్పిన దాస్, ధరల్లో ఒడుదొడుకులు కోర్ ఇన్‌ఫ్లేషన్ మీద ప్రభావం చూపుతున్నాయని వివరించారు. దేశంలో చిల్లర ద్రవ్యోల్బణాన్ని 4 శాతం లోపునకు తీసుకురావాలన్న లక్ష్యానికి ఆర్‌బీఐ కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. దీనిని ఈ ఏడాది మరింత తగ్గించడంపై దృష్టి సారిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో, రిటైల్ ద్రవ్యోల్బణం రేటును 5.4 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇది 4.5 శాతానికి తగ్గుతుం దని కేంద్ర బ్యాంక్ లెక్కగట్టింది. దేశంలో జరుగుతున్న మొత్తం చెల్లింపుల్లో డిజిటల్ చెల్లింపుల వాటా క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పెంచడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు దాస్ చెప్పారు. రిటైల్ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆఫ్‌లైన్‌లోనూ పని చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆహార ధరలపై ఒత్తిళ్లను ద్రవ్య పరపతి విధాన కమిటీ ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తుందని చెప్పారు. దేశ ఆర్థిక కార్యకలాపాల్లోని జోరు 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతుంది.పట్టణాల్లో వినిమయం బలంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకుంటోంది. 2024-25కు జీడీపీ వృద్ధిరేటు 7 శాతంగా అంచనా. భారత విదేశీ మారక నిల్వలు 622.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇకపై అన్ని రిటైల్, ఎంఎస్‌ఎంఈ రుణాలకు 'కీ ఫ్యాక్ట్ స్టేట్‌మెంట్' తప్పనిసరి. దీన్ని అమలు చేసేందుకు బ్యాంకులకు కొంత గడువు ఇవ్వనున్నారు.




సంపాదకీయం

శుక్రవారం 09-02-2024

# గత పాలకుల పాపాలను ఎండగట్టాల్సిందే !

వేసవి ప్రారంభానికి సూచికగా శివరాత్రికి ముందే సూరీడు మెల్లగా వేడెక్కుతున్నాడు. ఎండలు బాబోయ్ అనేలా సూర్యగమనం మొదలయ్యింది. ఇక ఈయేడు కూడా ఎండలు మండించనున్నాయి. ఇదే క్రమంలో ఎన్నికల వేడి కూడా అంటుకుంటోంది. ఏప్రిల్‌లో ఎండలు ముదురుమనేనాటికి ఎన్నికల వేడి కూడా తారా స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. తాజాగా తెలంగాణలో ఈ వేడి మరింత రాజుకునే అవకాశం ఉంది. ఓ వైపు పార్లమెంట్ ఎన్నికలకు ముందే తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అయినప్పటికీ, ఇప్పటికే శ్వేతపత్రాలతో గత కెసిఆర్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగట్టింది. ఇప్పుడు మరోమారు కాళేశ్వరం సహా అనేక ప్రాజెక్టుల్లో అవినీతి, ధరణి వంటి సమస్యలను ప్రస్తావించడం ద్వారా బిఆర్‌ఎస్‌ను ఎండగట్టడానికి సిద్దం అవుతోంది. ఈ క్రమంలో కృష్ణాప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడంపై ఎదురుదాడికి బిఆర్‌ఎస సిద్ధం అవుతోంది. దీంతో ఈ సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి. కెసిఆర్ అసెంబ్లీకి హాజరవుతారని అంటున్నారు. విపక్షం రేవంత్‌ను రెచ్చగొట్టి ట్రాప్‌లో పడేయాలని చూస్తుంది. అలాంటి ట్రాప్‌లో పడకుండా రేవంత్ రెడ్డి హుందాగా ఉండాలి. ఎందుకంటే రెచ్చగొట్టి రెచ్చిపోయేలా మాట్లాడించేలా చేస్తారని గుర్తించాలి. అయితే ఎన్నికల సమయంలో ఎలాంటి భాష వాడినా, ఎలాంటి విమర్శలు చేసినా చెల్లుతుంది. అధికారంలోకి వచ్చినందున సిఎం రేవంత్ రెడ్డి భాష విషయంలో సంయమనం పాటించాల్సిందే. హుందాగా ఉండాల్సిందే. మాటలను కూడా పరుషంగా వాడినా..అందులో అసభ్యత లేకుండా చూసుకోవాలి. రేవంత్ రెడ్డి రెండు నెలల పాటు సంయమనంగా ఉండగలిగారు. కానీ ఇప్పుడు ఆయన కొద్దగా మాటలతో కట్టు తప్పుతున్నారు. దారుణమైన భాషతో కేసీఆర్ పై ,బీఆర్ఎస్ పై విరుచుకపడుతున్నారు. ఆ భాష గతంలో కేసీఆర్ వాడిందేనని సమర్థించుకుంటున్నారు. రాజకీయాలు హుందాగా ఉండాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ప్రజల ముందుంచాలి. తప్పు ఎవరిది ఒప్పు ఎవరిది అనేది.. నిజాలన్నీ ప్రజల ముందు పెడితే అర్థం చేసుకుంటారు. అందుకు అసెంబ్లీని వేదికగా చేసుకోవాలి. ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగాణ పునర్ నిర్మాణ సభలోనూ రేవంత్ రెడ్డి మాటలు తూలారు. ప్రభుత్వాన్ని పడగొడతామని మాట్లాడున్నారని వారిని పండబెట్టి తొక్కుతామని కట్టేసికొడతామని హెచ్చరికలు జారీ చేశారు. అయితే రెచ్చగొట్టేందుకు బిఆర్‌ఎస్ సిద్దంగా ఉంది. వారి ట్రాప్‌లో పడి రెచ్చిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎంగా రేంవత్ రెడ్డిపై ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అనేది ఎప్పుడూ ప్రభుత్వాలను ఇరుకున పెట్టడానికే ప్రయత్నిస్తుంది. కెసిఆర్ అధికారంలో ఉండగా ప్రతిపక్షాలకు మాట్లాడనిచ్చే అవకాశం ఇవ్వలేదు. అసెంబ్లీలో ఏది మాట్లాడినా మైక్ ఇవ్వలేదు. ఇప్పుడు స్వేచ్ఛ ఇచ్చారు గనక బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చాన్స్ వస్తే వదులుకోరని అందరికీ తెలుసు. తన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన పని సీఎం మీదనే ఉంటుంది. కానీ మాటలు జారడం వల్ల ప్రతిపక్షానికి దొరికిపోతారు. విలువల పతనం కొనసాగుతుందన్న ఆందోళన ప్రజాస్వామ్య వాదుల్లో వినిపిస్తోంది. ముఖ్యమంత్రి స్థానానికి ఓ గౌరవం ఉంటుంది. దాన్ని కాపాడాల్సిన బాధ్యత.. ఆ సీటులో కూర్చున్న వారికే ఉంటుంది. నాడు కేసీఆర్ అలా చేశారని ఈ రోజు రేవంత్ రెడ్డి అంతకు మించి చేస్తే..రేపు వచ్చే వాళ్లు మరింత దిగజారుస్తారు. అప్పుడు పోయేది ఆయా వ్యక్తుల పరువు కాదు.. సీఎం హోదా పరువని గుర్తించుకోవాలి. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు కక్ష సాధింపులకు పాల్పడతారని అందరూ అనుకున్నారు. కానీ ఆయన అలాంటి కక్ష సాధింపులకు ఇంకా పాల్పడలేదు. అలాంటివేమీ ఉండవని ఆయన చెప్పారు. రెండు నెలలపాటు అలాగే పరిపాలనచేశారు. ఎందుకంటే కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఎక్కువ. తెలంగాణలో కూడా అదే పరిస్థితి. కానీ రేవంత్ చాలా సున్నితంగా వ్యవహారాలను చక్కదిద్దుకుంటూ వెళ్తున్నారు. ఐఎఎస్,ఐపిఎస్, దిగువ స్థాయి పోలీసు అధికారుల పోస్టింగ్‌లు, పదోన్నతులు, భూముల వివాదాలు వంటి విషయంలో ఎక్కడా పార్టీ నేతల్ని కూడా నొప్పించకుండా.. అలాగని పైరవీలకు తలొగ్గకుండా పని చేసుకుంటూ పోతున్నారు. విధాన పరమైన నిర్ణయాల విషయాల్లో కూడా ఆయన తొందరపాటు ప్రదర్శించడం లేదు. పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలిస్తున్నారు. నిధుల అందుబాటును బట్టి రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ లౌక్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను గవర్నర్ తమిళిసై అంగీకరించేలా చేయడంలో ఆయన అంతులేని లౌక్యాన్ని ప్రదర్శించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గతంలో తమిళిసై ప్రభుత్వ ప్రతిపాదనలు అనేకం పెండింగ్‌లో పెట్టారు. ఎంఎల్‌సిలుగా ప్రొ.కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎంపిక సులభమయ్యేలా సఫలీకృతమయ్యారు. తర్వాత కోర్టు స్టేటస్ కో విధించింది. అది వేరే విషయం. కేంద్రంతో కూడా ఘర్షణ పూరిత వైఖరి కాకుండా సయోధ్యతో వ్యవహరిస్తూ మెహదీపట్నంలో ప్రధాన సమస్యగా ఉన్న స్కైవాక్ నిర్మాణానికి ప్రధాన ఆటంకంగా ఉన్న రక్షణ శాఖ భూములను అప్పగించేలా చేయడంలో విజయ వంతమయ్యారు. మెట్రో రెండో దశ విస్తరణ లోనూ ఆయన రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేయలేదు. లోక్‌సభ ఎన్నికలు జరిగే ఏప్రిల్‌లోపు, ఎన్నికల కోడ్ వచ్చేలోపు మరికొన్ని హామీలు అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసం పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో గత ప్రభుత్వ తప్పిదాలను కూడా ఎండగట్టాల్సిందే. అప్పుల పైనా నిలదీయాల్సిందే. అందుకు తగు విధంగా సన్నద్దం కావాలి. విపక్షాన్ని దోషిగా నిలబెట్టాల్సిందే. తెలంగాణను అభివృద్ధి చేశామన్న ముసుగులో అప్పులు చేసిన బిఆర్‌ఎస్‌ను ప్రజలముందు దోషిగా నిలబెట్టే క్రమంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు సమిష్టిగా పోరాడాలి.

# టార్గెట్ యాదవులు.. అన్ని పార్టీల గురి వారి ఓట్లపైనే, ఏపీలో సరికొత్త రాజకీయం

అమరావతి, కులాల ప్రస్తావన లేకుండా ఏపీ రాజకీయాలను ఊహించలేం. ప్రస్తుతం రెండు, మూడు పార్టీలు బలంగా ఉన్నట్లు కనిపించడానికి కారణం, ఆయా పార్టీల వెనుక ఏదో ఒక కులం వెన్నుదన్నుగా నిలవడమే. ఇక రాష్ట్రంలో ఎక్కువగా ఉన్న బీసీలు కూడా రాజకీయాలను శాసిస్తుంటారు. బీసీల్లో చెప్పుకోదగ్గ నేతల సంఖ్య తక్కువగా ఉన్నా, వారి ఓట్ల కోసం పార్టీలు వేస్తున్న స్కెచ్‌లు దిమ్మదిరిగేలా ఉంటున్నాయి. మరికొద్ది రోజుల్లో జరగనున్న ఏపీ ఎన్నికల్లో బీసీల ఓట్లపై గురిపెట్టిన పార్టీలు.. బీసీల్లో ఎక్కువగా ప్రభావం చూపే కులాలపై మరింత ఫోకస్ పెట్టాయి. ఆయా వర్గాలకు చెందిన నేతలకు ఎక్కువ సీట్లు ఇస్తూ.. ఓట్ల వేట మొదలుపెట్టాయి.

యాదవ సామాజికవర్గానికి పెద్ద పీట..

ఏపీ రాజకీయాల్లో కులాల వారీగా ఓట్ల వేటను ఆరంభించాయి పార్టీలు. ముఖ్యంగా మార్పులు చేర్పుల ద్వారా వైసీపీ అనుసరిస్తున్న వ్యూహం వెనుక సామాజికవర్గాల వారీగా బలం పెంచుకునే ఎత్తుగడ ఉందని చెబుతున్నారు పరిశీలకులు. దీనికి అనుగుణంగానే ప్రతిపక్ష టీడీపీ–జనసేన కూటమి కూడా పావులు కదుపుతుండటంతో ఎన్నికల ముందు బీసీలు, బీసీల్లో ఎక్కువ జనాభా ఉన్న సామాజికవర్గాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. ముఖ్యంగా యాదవ సామాజికవర్గానికి ఇరుపార్టీలు ఇస్తున్న ప్రాధాన్యత పరిశీలిస్తే.. వచ్చే ఎన్నికల్లో ఆ సామాజిక వర్గ నేతలు కీలక పాత్ర పోషించే పరిస్థితిని సూచిస్తోంది.

అనూహ్యంగా బీసీలపై వైసీపీ ఫోకస్..

ప్రధానంగా ఇన్నాళ్లు ఓ సామాజికవర్గానికి పెద్దపీట వేసినట్లు విమర్శలు ఎదుర్కొన్న వైసీపీ.. ఈ ఎన్నికల్లో అనూహ్యంగా బీసీలపై ఫోకస్ పెట్టింది. అందులోనూ యాదవ సామాజికవర్గం ఓట్ల కోసం పక్కాగా ప్లాన్ చేస్తోంది. మార్పులు చేర్పుల్లో ఒక చోట నుంచి ఇంకోచోటకు అభ్యర్థులను తరలిస్తున్న వైసీపీ.. ఆ తరలింపు వెనుక ఆ నేత సామాజిక నేపథ్యం చూసుకుని.. ఆ కులం వారు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలకు బదిలీ చేయడం చూస్తే, చాపకింద నీరులా పకడ్బందీగా తన వ్యూహాలను అమలు చేస్తున్నట్లే అర్థమవుతోంది.

అనిల్ కుమార్ యాదవ్ మార్పు వెనుక భారీ వ్యూహం..

వైసీపీ స్థాన చలనాల లిస్టులో సంచలనం రేపిన నేత నెల్లూరు సిటీ ఎమ్మెల్యే, మాజీమంత్రి అనిల్‌కుమార్‌యాదవ్. వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అనిల్‌కుమార్ యాదవ్ మూడోసారి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తుండగా, ఎవరూ ఊహించని విధంగా ఆయనకు రెండు జిల్లాలు దాటించి పల్నాడు జిల్లా నరసారావుపేట ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది పార్టీ అధిష్టానం. ఈ మార్పు చాలా మందికి ముందుగా అర్థం కాలేదు. అక్కడి వారు ఇక్కడికొస్తే ఏం ప్రయోజనం అంటూ పార్టీలోనూ నిట్టూర్పులు వినిపించాయి. కానీ, నరసారావుపేట నియోజకవర్గంలో దాదాపు లక్ష ఓట్లు యాదవ సామాజికవర్గానివే ఉండటంతోనే అనిల్‌ను అక్కడికి పంపారంటున్నారు. ఒక కులానికి చెందిన ఓట్లు గంపగుత్తుగా పొందే వ్యూహంలో భాగంగానే ఇటువంటి మార్పులు చేస్తోంది వైసీపీ. ఇలా అనిల్‌కుమార్ యాదవ్ ఒక్కరే కాకుండా.. ఆ పార్టీలో చాలామంది యాదవ సామాజిక వర్గ నేతలకు టికెట్లు ఇచ్చింది.

అభ్యర్థుల ఎంపికలో వైసీపీ అదిరిపోయే వ్యూహం..

ముఖ్యంగా విశాఖ నగరంలోని చేసిన మార్పు కూడా వైసీపీ ఎంత పక్కాగా స్కెచ్ వేస్తోందో తెలియజేస్తోంది. నగరంలోని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని పక్కన పెట్టింది వైసీపీ. రెడ్డి సామాజికవర్గానికి చెందిన నాగిరెడ్డిని తప్పిస్తారని ఎవరూ ఊహించలేదు. గత ఎన్నికల్లో జనసేనాని పవన్‌ను ఓడించిన నాగిరెడ్డికి మళ్లీ టికెట్ ఖాయం అనుకున్నారు. కానీ, ఇక్కడ కూడా బీసీ అస్త్రం సంధించింది వైసీపీ. ఈ నియోజకవర్గంలో సుమారు 50 వేల యాదవుల ఓట్లు ఉన్నట్లు గమనించి, ఆ సామాజిక వర్గానికి చెందిన వరికూటి రామచంద్రరావుకు టికెట్ కన్ఫార్మ్ చేసింది. వైసీపీ తొలి జాబితాలోనే చేసిన ఈ మార్పును ముందుగా ఎవరూ అర్థం చేసుకోలేదు. కానీ, వైసీపీ విడుదల చేసిన ఆరు జాబితాలను జాగ్రత్తగా గమనిస్తే బీసీలు, బీసీల్లో బలమైన కులాల ఓట్లకు గాలం వేస్తూ ఎంత పకడ్బందీగా పావులు కదుపుతుందో అర్థం చేసుకోవచ్చు.

అందుకే.. సునీల్ కు ఏలూరు ఎంపీ టికెట్..!

ఇదే విధంగా గోదావరి జిల్లాలో కాపు ఓట్లు ఎక్కువ. గత ఎన్నికల్లో కాపులు వెన్నుదన్నుగా నిలవడంతో బంపర్ మెజార్టీతో గెలుపొందింది వైసీపీ. ఐతే ఈ ఎన్నికల్లో జనసేన ప్రభావంతో కాపుల ఓట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయనే విశ్లేషణలతో అప్రమత్తమైన వైసీపీ హైకమాండ్ ఉభయ గోదావరి జిల్లాల్లో బీసీలను ఏకీకృతం చేసే స్కెచ్‌కు పదును పెట్టింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో శెట్టి బలిజలను ప్రోత్సహిస్తుండగా, పశ్చిమ గోదావరిలో యాదవుల ఓట్లపై దృష్టి పెట్టి, ఏలూరు ఎంపీ టికెట్‌ను ఆ సామాజికవర్గానికి చెందిన కారుమూరి సునీల్‌కుమార్‌కు కేటాయించింది. సునీల్‌కుమార్ తండ్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. ఈయన మరోసారి తణుకు నుంచి పోటీ చేయనున్నారు.

వసంతను పక్కన పెట్టడానికి కారణమదే..!

ఇప్పటివరకు ఏలూరు పార్లమెంట్‌లో అగ్రవర్ణాల వారే ఎంపీలుగా ఎన్నికవగా, తొలిసారి బీసీలకు అవకాశమిచ్చిన పార్టీగా ఆయా వర్గాల ఓట్లను కొట్టేయాలని




ప్లాన్ చేసింది వైసీపీ.. ఇదేవిధంగా కృష్ణా జిల్లా మైలవరంలో కూడా అగ్రవర్ణాలకు చెందిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ను తప్పించి, యాదవ సామాజికవర్గానికి చెందిన సర్నాల తిరుపతిరావు యాదవ్‌కు అవకాశం ఇచ్చింది. ఈ కోవలోనే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కనిగిరి అసెంబ్లీ ఇన్‌చార్జిగా దుద్దాల నారాయణ యాదవ్‌ను నియమించింది వైసీపీ. ఆ నియోజకవర్గంలో యాదవ సామాజికవర్గం ఓట్లు అధికంగా ఉన్నట్లు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ లేనట్లు బీసీల్లోని ఓ సామాజికవర్గానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం వ్యూహాత్మక ఎత్తుగడగా చెబుతున్నారు.

యాదవులకు ఎక్కువ ప్రాతినిధ్యం ఉండేలా టీడీపీ–జనసేన కూటమి జాగ్రత్త..

బీసీల ఓట్లకు గురిపెట్టిన అధికార వైసీపీకి తగ్గట్లే టీడీపీ కూడా అంతకుమించిన వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఆవిర్భావం నుంచి బీసీల పార్టీగా చెప్పుకునే టీడీపీ.. వచ్చే ఎన్నికల్లో బీసీల్లో యాదవులకు ప్రాతినిధ్యం ఎక్కువ ఉండేలా జాగ్రత్త పడుతోంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు.. జిల్లాలు, నియోజకవర్గాల వారీగా యాదవులు ప్రాబల్యం ఉండే నియోజకవర్గాలను ఎంపిక చేసి, ఆ వర్గానికే టికెట్ కేటాయించేలా ప్రణాళిక రచిస్తోంది టీడీపీ–జనసేన కూటమి.

బీసీ ఓట్ల టీడీపీ గాలం..

గత ఎన్నికల్లో జనసేనాని పవన్ పోటీ చేసిన గాజువాక నియోజకవర్గం నుంచి వైసీపీ యాదవ సామాజికవర్గానికి చెందిన నేత వరికూటి రామచంద్రరావుకు అవకాశం ఇవ్వడంతో టీడీపీ తరఫున బలమైన యాదవ సామాజికవర్గ నేతనే బరిలోకి దింపుతోంది. గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు మళ్లీ అవకాశం ఇవ్వడం ద్వారా బీసీ ఓట్లకు గాలం వేస్తోంది టీడీపీ. ఇదేవిధంగా ఎమ్మెల్సీ మురళీకృష్ణ యాదవ్‌ను విశాఖ సౌత్ నుంచి అవకాశం ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈయన ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. విశాఖ నగరంలో యాదవ సామాజికవర్గం ఎక్కువగా ఉండటం వల్ల కూటమి ఆ సామాజివర్గానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చేలా కనిపిస్తోందంటున్నారు పరిశీలకులు.

యనమల కుమార్తె దివ్య, అల్లుడికి ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు..!

ఇక టీడీపీలో బలమైన యాదవ సామాజికవర్గనేత యనమల రామకృష్ణుడు కుటుంబానికి ప్రాధాన్యం పెంచుతోంది టీడీపీ. ఇప్పటికే పార్టీలో ముఖ్యనేతగా చలామణీ అవుతున్న రామకృష్ణుడు కుమార్తె దివ్యకు తుని టికెట్ ఇవ్వనుండగా, ఆయన వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్‌కు కడప జిల్లా మైదకూరు టికెట్ ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది. యనమల అల్లుడు పుట్టా మహేశ్‌కుమార్‌ను ఒంగోలు ఎంపీగా బరిలో దింపనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి పుట్టా మహేశ్‌కుమార్‌ను యాదవ సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉన్న నరసారావుపేట ఎంపీగా పోటీకి పెట్టాలని భావించింది టీడీపీ. అయితే, అక్కడ సిట్టింగ్ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పార్టీలో చేరడంతో తన వ్యూహాన్ని మార్చింది టీడీపీ.


నూజివీడు బరిలో యాదవ నేత పార్థసారథి.. జంగా కృష్ణమూర్తితో టీడీపీ చర్చలు

కృష్ణా జిల్లా పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథిని పార్టీలో చేర్చుకుని యాదవులు ఎక్కువగా ఉన్న నూజివీడు బరిలో దింపాలని ప్లాన్ చేస్తోంది. అదేవిధంగా గుంటూరు జిల్లాకు చెందిన యాదవ సామాజిక వర్గ నేత జంగా కృష్ణమూర్తితోనూ టీడీపీ నేతలు టచ్‌లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. తమ పార్టీలో చేరితే ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని ఆఫర్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. వీరే కాకుండా చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి నుంచి శంకర్‌యాదవ్‌ను, ప్రకాశం జిల్లా చీరాల నుంచి కొండయ్య యాదవ్ పేర్లను పరిశీలిస్తోంది టీడీపీ. అదే విధంగా ఏలూరులో అధికార పార్టీ వ్యూహానికి చెక్‌చెబుతూ అదే సామాజికవర్గానికి చెందిన గోపాల యాదవ్‌ను బరిలోకి దింపనుందని చెబుతున్నారు.

యాదవ సామాజిక వర్గాన్ని ప్రసన్నం చేసుకునే వ్యూహాలు..

గతంలో ఎప్పుడూ లేనట్లు రెండు ప్రధాన పార్టీలూ ఈసారి యాదవ సామాజిక వర్గాన్ని ప్రసన్నం చేసుకునే వ్యూహాలు రచిస్తుండటం ఆసక్తి రేపుతోంది. ఇప్పటివరకు ఆరు జాబితాల్లో 60కి పైగా కొత్త సమన్వయకర్తలను నియమించిన వైసీపీ యాదవులకు సముచిత స్థానం కల్పించగా, ఇక ప్రకటించబోయే నియోజకవర్గాలకు ప్రాధాన్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదే వ్యూహాన్ని అమలు చేస్తున్న టీడీపీ ఇంతవరకు అధికారికంగా టికెట్లు ప్రకటించకపోయినా, వైసీపీకి తగ్గట్టే యాదవులకు సీట్లు ఎక్కువ ఇచ్చేలా పావులు కదుపుతుండటం ఆసక్తిరేపుతోంది.

# తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రత




హైదరాబాద్, తెలంగాణలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. గ్రేటర్‌లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. మంగళవారం నగరంలో 35.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటోంది. వేడిగాలులు వీస్తున్నాయి. రాత్రి పూట 22 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలి తీవ్రత తగ్గింది. గ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రెండురోజులు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘాలు పట్టి ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 22 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 34 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 21.6 డిగ్రీలుగా నమోదైంది. 75 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ, నైరుతి దిశల్లో గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగానే ఉంటుందని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. తేలికపాటి నుంచి ఓ మోస్తరు పొగమంచు ఉంటుందని చెప్పారు. ఉత్తర కోస్తాంధ్రలో కూడా వాతావరణ పొడిగా ఉండనుంది.

# కృష్ణానదిలో పురాతన విష్ణు విగ్రహం లభ్యం

బెంగళూరు,కర్నాటకలోని రాయ్ చూర్ సమీపంలో కృష్ణా నది ఒడ్డున విష్ణుమూర్తి విగ్రహం ఒకటి పురావస్తు అధికారులకు దొరికింది. విశేషం ఏమిటంటే? ఈ విగ్రహం అయోధ్య రామాలయంలో ఇటీవల ప్రతిష్ఠించిన బాల రాముడి విగ్రహాన్ని పోలి ఉండటం. విష్ణుమూర్తి విగ్రహానికి చుట్టూ ఉన్న అమరికపై దశావతారాలు చెక్కి ఉన్నాయి. నల్లరాతిపై చెక్కిన విష్ణుమూర్తి విగ్రహం కొన్ని వందల ఏళ్ల క్రితం నాటిదని భావిస్తున్నారు. దీంతోపాటు ఒక శివలింగం కూడా లభించింది. రాయ్ చూర్ యూనివర్శిటీలో చరిత్ర, ఆర్కియాలజీ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ పద్మజ దేశాయ్ మాట్లాడుతూ అప్పట్లో ఈ విష్ణుమూర్తి విగ్రహం ఏదైనా ఆలయం గర్భగుడిలో ఉండి ఉండవచ్చనీ, ఆలయాన్ని ధ్వంసం చేసే ప్రమాదం ఉందని భావించి, విగ్రహాన్ని కృష్ణానదిలో నిమజ్జనం చేసి ఉండవచ్చనీ అభిప్రాయపడ్డారు. ఈ విగ్రహం 11 లేదా 12వ శతాబ్దానికి చెందినదై ఉండవచ్చని పురావస్తు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు..

# 95 సీట్లు గ్యారంటీ...!

అమరావతి,ఏపీలో అధికార వైసీపీ మళ్లీ గెలుస్తుందా అన్న చర్చ సాగుతోంది. విపక్ష కూటమి బలంగా ముందుకు వస్తున్న వేళ రెండవసారి గెలుపు సాధించి జగన్ రికార్డు సృష్టిస్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఇక వరసబెట్టి గెలవడం అన్నది విన్నింగ్ మ్యాజిక్ అంటారు. దానిని జగన్ సాధించి తిరుగులేదు అనిపించుకుంటారా అన్నది కూడా అంతా చూస్తున్నారు. ఏపీలో ఎన్నికలు గట్టిగా రెండు నెలల ముంగిటకు వచ్చేశాయి. ఎన్నికల వేడి అయితే అంతటా ఉంది. అధికార వైసీపీ సిద్ధం సభలతో హోరెత్తిస్తూంటే విపక్ష తెలుగుదేశం రా కదలిరా అని అంటోంది. ఇవన్నీ ఇలా ఉంటే ఏపీలో వైసీపీకి ఉన్న ధీమా ఏంటి గెలిచే సీట్లు ఎన్ని అన్నది సర్వేల ద్వారా వెల్లడి అవుతున్నా కూడా విపక్షం కూడా ఏమీ తక్కువ తినడం లేదు. మాదే గెలుపు అని టీడీపీ అధినాయకత్వం తో పాటు జనసేన అధినేత పవన్ ధీమాగా ఉన్నారు. ఇక ఏపీలో చూస్తే ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. ఎవరి వ్యూహాలు వారికి ఉన్నాయి. ఓటు బ్యాంక్ అన్నది వైసీపీకి ఫలానా అని అంటున్నారు. జగన్ అయిదేళ్ల పాలనలో చూస్తే సంక్షేమానికి పెద్ద పీట వేశారు. అయన గత అయిదేళ్లలో 124 సార్లు బటన్ నొక్కాను అని తానే స్వయంగా బహిరంగ సభలలో జనాలకు చెప్పుకున్నారు. దీనిని బట్టి చూస్తే జగన్ నొక్కుడు ఓట్ల మీదనే పూర్తిగా ఆధారపడ్డారు అని అర్థం అవుతోంది. జగన్ ఏంటి అన్నవి ఆయన సిద్ధం సభలలో చెబుతున్న దాన్ని బట్టి తీసుకుంటే నేను సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికీ చేర్చాను కాబట్టి అవి మళ్ళీ కంటిన్యూ కావాలంటే నాకే ఓట్లు వేయండి అని కోరుతున్నారు. జగన్ స్ట్రయిట్ క్వొశ్చన్ కాబట్టి వైసీపీ ఎలక్షన్ స్ట్రాటజీ ఇదే అని అర్థం అవుతోంది. ఏపీలో మొత్తం రెండున్నర లక్షల కోట్లను ప్రజల ఖాతాలోకి నేరుగా నగదు వేశారు. ఇది దేశంలో ఎపుడూ జరగలేదు. సగటున చూస్తే అయిదేళ్లలో ప్రతీ కుటుంబానికి రెండు నుంచి మూడు లక్షల వరకు వివిధ పథకాల ద్వారా అందని లెక్క ఉంది ఏపీలో మొత్తం ఓటర్ల తాజా జాబితా ప్రకారం చూస్తే నాలుగు కోట్ల పది లక్షల వరకు ఉన్నారు. అందులో 85 శాతం మందికి జగన్ పథకాలు అందాయని అంటున్నారు. అంటే ఇది మూడున్నర కోట్ల కంటే ఎక్కువ. అయితే వీరంతా మళ్ళీ ఓట్లేస్తే వైసీపీ తప్ప మరే పార్టీ అధికారంలోకి రాదు. అయితే ఇందులో కూడా ఫిల్టరింగ్ ఉంది. ఇతర పార్టీలకు లబ్ది చేకూర్చారు. కానీ వారు మాత్రం తమ పార్టీ అభిమానులకే ఓట్లు వేస్తారు. అలాగే వైసీపీ పథకాలు అందుకుంటున్నా ఆ పార్టీకే వేయాలన్నది కూడా లేని వారు కూడా ఉన్నారు. దీని మీద కచ్చితమైన లెక్కల కోసం లబ్దిదారులను సర్వే చేస్తే కటకటిన 65 శాతం మంది మాత్రమే జగన్ బటన్ నొక్కుడు పథకాలకు అనుకూలంగా ఓట్లు వేస్తారు అని అంటున్నారు. వారు మాత్రమే జగన్ కోసం తాము రెండు సార్లు బటన్ నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. ఈ నంబర్ ని ఓట్లు కన్వర్ట్ చేస్తే రెండు పై చిలుకు ఓటర్లు మాత్రమే జగన్ వైపుగా ఉన్నట్లు తెలుస్తుంది. అంటే సాగానికి ఒకింత ఎక్కువ. దాన్ని సీట్లుగా కన్వర్ట్ చేసుకుంటే మొత్తం 175 సీట్లకు గానూ జగన్ కి 95 సీట్లు వచ్చాయి అన్నది సెఫాలజిస్టులు చేస్తున్న సర్వేలలో వెల్లడి అవుతున్న విషయం తెలిసిందే. ! ఇక ఈ సర్వేలలో తేలుతున్న విషయం ఏంటి అంటే మధ్యతరగతి వర్గాలు, యువత, నిరుద్యోగులలో నూటికి ఎనభై శాతం ఓట్లు టీడీపీకే పడతాయని లెక్క తేల్చారు. ఇక ఏపీలో చూస్తే రూరల్ అర్బన్ సెక్టార్ రెండుగా డివిజన్ ఉంది. ఇందులో అర్బన్ సెక్టార్ అంతా టీడీపీకి జై కొడుతోంది. అయితే మొత్తం అసెంబ్లీ సీట్లలో అర్బన్ సీట్లు ముప్పయి శాతం మాత్రమే ఉండటం వైసీపీకి ఒకింత సేఫ్ గా ఉంది. ఈ అర్బన్ సెక్టార్ లో నూటికి 75 శాతం ఓట్లు టీడీపీకే పడతాయని అంటున్నారు. ఇక రూరల్ బేస్ అంతా వైసీపీకి జై కొడుతోంది. అక్కడే వైసీపీ బలంగా ఉందని అంటున్నారు. ఇక వైసీపీ పథకాల వల్ల లబ్ది పొందినది కూడా ఎక్కువగా రూరల్ సెక్టార్ లోనే కావడం వైసీపీకి అసలైన బలం అని అంటున్నారు. వైసీపీ లబ్దిదారులలో నూటికి అరవై అయిదు శాతం మంది వైసీపీకే వేస్తామని చెప్పడం వల్ల వైసీపీ 95 సీట్లతో బయటపడే అవకాశం ఉంది అయితే అన్నది సర్వేల మొత్తం విశ్లేషణగా మారింది. మొత్తం మీద చూస్తే వైసీపీ 2024 ఎన్నికల్లో మరోసారి గెలిచేందుకు బటన్ నొక్కుడు పథకాలే కారణం అవుతుందని అది కూడా రూరల్ బెల్ట్ లోనే అని సర్వేలు తేల్చాయి. సో వైసీపీకి ఈసారి గెలుపు గ్యారంటీ గతంలో వచ్చిన 151 సీట్లలో 55 దాకా కోల్పోతుంది అన్నది కూడా ఈ సర్వేలు చెబుతున్న నగ్న సత్యం. కాబట్టి ఆర్ట్ గా అధికార పార్టీ ఉండాల్సిందే అంటున్నారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

హైదరాబాద్ : రాష్ట్రంలో గ్రూప్ –1 పోస్టులను పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరో తొమ్మిది శాఖల్లో 60 గ్రూప్–1 పో స్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతులు ఇచ్చింది. కొత్త గా అనుమతి పొందిన ఉద్యోగాల్లో 24 డిఎస్‌పి, 19 ఎం పిడిఒ, నాలుగు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి, మూడు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్, మూడు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, మూడు డిప్యూటీ కలెక్టర్, రెండు జిల్లా పంచాయతీ అధికారి, ఒక అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, ఒక జిల్లా రిజిస్ట్రార్ పోస్టులు ఉన్నాయి. గతంలో 503 గ్రూప్ 1 పోస్టులకు టిఎస్‌పిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వగా, తాజాగా మరో 60 పోస్టులకు ఆమోదం లభించింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 563కు చేరింది. త్వరగా గ్రూప్ –1కి సంబంధించిన నోటిఫికేషన్, షెడ్యూల్‌ను జారీ చేసి నియామక ప్రక్రియ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్‌పిఎస్‌సి)ని ఆదేశించింది.

అనుబంధ ప్రకటననా..? కొత్త నోటిఫికేషనా..?

2022 ఏప్రిల్ 26న వివిధ శాఖల్లోని 503 1 పోస్టుల కోసం టిఎస్‌పిఎస్‌సి నోటిఫికేషన్ గ్రూప్ జారీ చేసింది. కొత్తగా 60 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తారా..? లేదా పాత నోటిఫికేషన్‌కు అనుబంధ ప్రకటన జారీ చేసి మళ్లీ పరీక్షలు నిర్వహిస్తున్నారా? అనే విషయంపై టిఎస్‌పిఎస్‌సి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# మయన్మార్‌లో క్షీణిస్తున్న శాంతిభద్రతలు

న్యూఢిల్లీ,మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రంలో భద్రతా పరిస్థితులు క్షీణిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక అడ్వైజరీ జారీ చేసింది. హింసాకాండ పెరిగిపోతుండడంతో భారతీయ పౌరులు ఎవరూ ఆ రాష్ట్రానికి వెళ్లొద్దని సూచించింది. హింసాత్మక పరిస్థితులతోపాటు టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో అంతరాయం, నిత్యావసర వస్తువుల కొరత వంటి దారుణ పరిస్థితులు నెలకొన్నాయని వివరించింది. ఇలాంటి పరిస్థితుల కారణంగా అక్కడికి వెళ్లొద్దని, ఇప్పటికే అక్కడ ఎవరైనా ఉంటే తక్షణమే ఆ రాష్ట్రం నుంచి వెళ్లిపోవాలని భారతీయులను కోరింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక అడ్వైజరీని విడుదల చేసింది. కాగా మయన్మార్‌లో ఫిబ్రవరి 1, 2021న సైనిక ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు డిమాండ్ చేస్తూ తీవ్రస్థాయిలో హింసాత్మక నిరసనలు జరుగుతు న్నాయి. రఖైన్ రాష్ట్రంతో పాటు పలు ఇతర ప్రాంతాల్లో గతేడాది అక్టోబర్ నుంచి సాయుధ జాతి సమూహాలు, మయన్మార్ మిలిటరీ మధ్య తీవ్రమైన ఘర్షణలు జరుగుతున్నాయి. ఫలితంగా అక్కడ హింసాకాండ నెలకొంది. ఈ హింస గతేడాది నవంబర్ నాటికి కీలకమైన మయన్మార్ పట్టణాలతో పాటు భారతదేశ సరిహద్దు సమీప ప్రాంతాలకు విస్తరించాయి. మయన్మార్ సైన్యం తన ప్రత్యర్థులు, సైనిక పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు చేస్తోంది. ఈ పరిణామం మణిపూర్, మిజోరాం రాష్ట్రాల్లో శాంతిభద్రతకు ముప్పుగా పరిణమించే అవకాశాలున్నాయి. అందుకే ఈ పరిణామాలపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా భారత్‌కు మయన్మార్ వ్యూహాత్మక పొరుగు దేశాలలో ఒకటిగా ఉంది. మిలిటెన్సీ ప్రభావిత రాష్ట్రాలైన నాగాలాండ్, మణిపూర్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాలతో మయన్మార్ 1,640 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది. అందువల్ల అక్కడ ఇప్రభావం మన ప్రాంతంపై పడకుండా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుంది.

# ఒకే దేశం.. ఒకే చట్టం..

న్యూఢిల్లీ,ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం ఏంటి..? దాని వల్ల లాభమా..? నష్టమా..? ఒకే దేశం.. ఒకే చట్టం సాధ్యమవుతుందా..? ప్రాక్టికల్‌గా ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది..? అసలు యూనిఫాం సివిల్‌కోడ్ భిన్నత్వంలో ఏకత్వమనిచెప్పే మన దేశంపై చూపే ప్రభావం ఎంత..?ఒకే దేశం.. ఒకే చట్టం.. దీన్నే ఉమ్మడి పౌరస్మృతి అంటారు. మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా.. భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయడమే యూనిఫాం సివిల్ కోడ్. ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవనభృతి లాంటి విషయాలకు సంబంధించి.. చట్టాలు అందరికీ ఒకేలా లేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి.. చట్టం ఒక్కోలా ఉంది. అయితే.. మతంతో సంబంధం లేకుండా, లింగ భేదాల్లేకుండా.. భారత పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపజేయడం యూనిఫాం సివిల్ కోడ్ ప్రధాన ఉద్దేశం. ఈ డిమాండ్.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్– 44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫాం సివిల్ కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది.

కుల, మతపరమైన చట్టాలు చెల్లవు

ఇప్పటివరకు.. దేశంలో ప్రజలకు చట్టాలున్నా.. వాటికి భిన్నంగా మతపరమైన పర్సనల్ చట్టాలు కూడా ఉన్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు ఇవన్నీ మన దేశంలో అమలవుతున్నాయి. అయితే.. ఉమ్మడి పౌరస్మృతిలో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలకు చోటు ఉండదు. యూనిఫాం సివిల్ కోడ్‌లో కుల, మతపరమైన చట్టాలు చెల్లవు. అందుకే చాలాకాలంగా దేశంలో మెజారిటీగా ఉన్న హిందువులు, మైనారిటీ వర్గాలైన ముస్లింలు ఈ యూనిఫాం సివిల్‌కోడ్‌ను వ్యతిరేకిస్తూ వస్తున్నాయి.ఉత్తరాఖండ్ అసెంబ్లీలో యూసీసీ బిల్లు పెట్టడంతో ఇప్పుడు.. మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై దేశవ్యాప్తంగా చర్చ మొదలయ్యింది. ముస్లింల షరియా చట్టాలకు కౌంటర్‌గానే యూనిఫాం సివిల్ కోడ్ తెస్తున్నారనే అభిప్రాయాలున్నాయి. షరియా చట్టాలు అనాగరికంగా ఉన్నాయనేదే వాళ్ల వాదన. ఇందుకు.. ఇస్లాం మతంలో భార్యలకు విడాకులిచ్చే ట్రిపుల్ తలాఖ్‌ను ఉదాహరణగా చూపుతున్నారు. 2019లో కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని నేరంగా మారుస్తూ చట్టం కూడా తీసుకొచ్చింది..

ఆర్టికల్ 25 ప్రకారం పౌరులకు మతస్వేచ్ఛ

భారత రాజ్యాంగంలోని 25వ అధికరణంలోని.. కొన్ని అంశాలతో ఉమ్మడి పౌర స్మృతి విభేదిస్తుందనే వాదనలు ఉన్నాయ్. పౌరులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించేందుకు, అనుసరించేందుకు, ఆ మతాన్ని వ్యాప్తి చేసేందుకు ఆర్టికల్ 25 వీలు కల్పిస్తుంది. కానీ.. యూనిఫామ్ సివిల్ కోడ్ వల్ల మత స్వేచ్ఛ విషయంలో ఎలాంటి మార్పులుండవు. అయితే.. భిన్న మతాలు, నమ్మకాలున్న భారత్ లాంటి అతిపెద్ద దేశాల్లో సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది చాలా కష్టమైన విషయమంటున్నారు.హిందూ, ముస్లిం మతాలను తీసుకుంటే.. అందులో కూడా భిన్నమైన నమ్మకాలు, విశ్వాసాలు ఉన్నాయి. హిందువుల్లోనూ.. భిన్న ఆచారాలు, సంప్రదాయాలు పాటించే వాళ్లున్నారు. ముస్లింలలో షరియా చట్టాలను పాటించని వాళ్లున్నారు. బోరా ముస్లింలు.. ఆస్తుల వారసత్వం విషయంలో హిందువుల చట్టాలను అనుసరిస్తుంటారు. ఆస్తుల వారసత్వం విషయంలో మన దేశంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధమైన చట్టాలున్నాయ్. క్రైస్తవులు మెజారిటీగా ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయ్. వాటికి ఆధారం.. వారి సంప్రదాయాలేకానీ మతం కాదు.గోవాలో 1867 పోర్చుగీసువారి పాలనలోనే కామన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ.. క్యాథలిక్స్, ఇతర మతస్థులకు భిన్నమైన నియమాలున్నాయ్. భారత్‌లో పౌర స్మృతులు.. ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. అందువల్ల 1970ల నుంచి రాష్ట్రాలు తమకంటూ సొంత సివిల్ కోడ్‌ని రూపొందించుకుంటూ వస్తున్నాయ్. హిందువుల్లో.. కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ.. దీనికంటే ముందే ఐదు రాష్ట్రాలు.. మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి.

పౌరులందరికీ సమాన హోదా

ఉమ్మడి పౌరస్మృతితో కులం, మతం, వర్గం, స్త్రీ, పురుష లింగ భేదాలకు అతీతంగా.. దేశంలోని పౌరులందరికీ సమాన హోదా లభిస్తుంది. చట్టప్రకారం ఆడ, మగ ఇద్దరూ సమానమేననే లింగ సమానత్వం కల్పిస్తుంది. క్రిమినల్, సివిల్ చట్టాలన్నీ అందరికీ సమానంగా అమలు చేసేలా యూనిఫాం సివిల్‌కోడ్ ఉంటుంది. అంతేకాదు.. ఇప్పుడున్న పర్సనల్ చట్టాలను సంస్కరించాల్సిన పనిలేదు. బహు భార్యత్వం నేరమవుతుంది. అన్ని మతాల్లో.. చిన్న కుటుంబం తప్పనిసరి చేసే అవకాశం కలుగుతుంది. ఒకే దేశంగా ..అందరికీ ఒకే చట్టం అమలు చేయడం వల్ల జాతీయతభావం కలుగుతుంది. దేశ సమగ్రతని సాధించేందుకు వీలవుతుందని నిపుణులు చెబుతున్నమాట.

వ్యక్తిగత అంశంలో ప్రభుత్వ జోక్యం..

యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు వల్ల కొన్ని ప్రతికూలతలూ ఉన్నాయనేది

# రాష్ట్ర సాగునీటి రంగానికి భారీ కుదుపులు



హైదరాబాద్ : 'ప్రభుత్వ నిర్ణయానికి అధికారాలు అమలు చేస్తున్నారు. నిర్ణయాలు చేయటం ప్రభుత్వం బాధ్యత. అమలు చేసేది అధికారుల బాధ్యత. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడమే అధికారుల పని. వారి సొంత నిర్ణయాలు అమలు చేయడం కుదరదు'. ఇదీ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పిన మాట. గత నెల 17న ఢిల్లీలో కేంద్ర జలశక్తి సమావేశం, ఈ నెల ఒకటో తేదీన జలసౌధలో కృష్ణా బోర్డు సమావేశం.. ఈ రెండింటిలోనూ తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్–ఇన్–చీఫ్ మురళీధర్‌రావు 'కృష్ణా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించేందుకు అంగీకారమే' అని స్పష్టం చేశారు. అంటే రేవంత్ సర్కారు ఏం చెప్పిందో ఈఎన్సీ మురళీధర్‌రావు తు.చ. తప్పకుండా అదే చేశారనేది నిర్వివాదాంశం. కాకపోతే ఈ వ్యవహారాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేరుగా నడిపించాలనే ప్రచారం ప్రభుత్వ, పార్టీ వర్గాల్లో జోరందుకుంది. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సమాచారం లేకుండా 'ప్రాజెక్టుల అప్పగింత' తతంగం జరిగిపోయిందనే వాదన వినిపిస్తోంది. ఈ గత నెల రోజుల్లో చోటుచేసుకున్న అనేక పరిణామాలు బలాన్ని చేకూరుస్తున్నాయి. ప్రభుత్వం వైఫల్యాన్ని గుర్తించి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడైతే ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమైందో అప్పుడు సీఎం రేవంత్ 'తూచ్' అంటూ మీడియా సమావేశం నిర్వహించారు.

పది రోజుల తర్వాత కేంద్రానికి లేఖ

కేంద్ర జలశక్తి శాఖ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశాన్ని గత నెల 17వ తేదీన నిర్వహించింది. అందులో ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ ప్రభుత్వం (అధికారులు) అంగీకరించిందనే వాస్తవాన్ని మరుసటిరోజే 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తెచ్చింది. అదే రోజు (18వ తేదీ) కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించి మీడియాకు వివరాలను వెల్లడించిన సందర్భంగా 'ప్రాజెక్టులను అప్పగించలేదు' అని ముక్తసరిగా ప్రదర్శించారు. కానీ ఆ మరుసటి రోజే అంటే 19వ తేదీన కేంద్ర జలశక్తి శాఖ సమావేశ మినిట్స్‌ను అధికారికంగా తెలుగు ప్రదర్శనల ఈఎన్సీలకు పంపింది. లేఖ కూడా బయటికి వచ్చింది. అందులోని వాస్తవాల ఆధారంగా తెలంగాణ కృష్ణా ప్రాజెక్టుల కథ ఒడిసిపోయింది అంటూ అన్ని మీడియాల్లో ప్రముఖంగా వచ్చింది. సీఎం, మంత్రులు బుకాయిస్తున్నట్టు 'మేం ఒప్పుకోలేదు' అనేది నిజమైతే వెంటనే అదే రోజు కేంద్రానికి లేఖ వెళ్లాలి. కానీ రేవంత్ ప్రభుత్వం కేంద్రానికి పంపినట్టు చెప్తున్న లేఖ 27వ తేదీన రూపొందించారు. దానిని 29వ తేదీన కేంద్ర జలశక్తి శాఖకు పంపారు. అంటే అధికారికంగా కేంద్రం 'తెలంగాణ ఒప్పుకున్నది' అని మినిట్స్‌లో వెల్లడించిన పది రోజులకుగానీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా స్పందించలేదన్నమాట. మరి ఈ ఆలస్యం వెనక మతలబు ఏమిటి?

మంత్రి ఆదేశాలు బేఖాతర్

జనవరి 17న జరిగిన సమావేశానికి కేంద్ర జలశక్తిశాఖ ఫిబ్రవరి ఒకటో తేదీన హైదరాబాద్‌లోనే సమావేశం కావాలని కృష్ణా బోర్డుకు సూచించింది. ఈ మేరకు రెండు గత చిత్రాల ఈఎన్సీలకు నెల 30వ తేదీన లేఖ రాసింది. వాస్తవానికి గత పదేండ్లలో కేవలం త్రిసభ్య కమిటీ సమావేశాలు మినహా కృష్ణా బోర్డు, జల్‌శక్తి శాఖ సమావేశాల్లో ఈఎన్సీలతో పాటు రెండు కేంద్రాలకు చెందిన ముఖ్య కార్యదర్శులు, ఇతర ఇంజినీర్లు కూడా పాల్గొంటారు. తొలిసారిగా ఇద్దరు ఈఎన్సీలతోనే సమావేశాన్ని ఏర్పాటు చేయడం. కాగా ఈ సమావేశానికి ఒకరోజు ముందు అంటే గత నెల 31వ తేదీన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బోర్డు సమావేశంలో ఈఎన్సీతోపాటు పలువురు అధికారులతో సమావేశమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. 'మీరు ఏమీ మాట్లాడకుండా... కేంద్ర జల్శక్తి శాఖకు గత నెల 27న మనం రాసిన లేఖ ఇచ్చి రండి' అని మంత్రి స్పష్టంగా చెప్పినట్టు సమాచారం. కానీ ఫిబ్రవరి ఒకటో తేదీన జరిగిన సమావేశంలో ఈఎన్సీ మురళీధర్‌రావు గంటల తరబడి 'ఆపరేషన్ ప్రొటోకాల్'పై చర్చించారు. బోర్డు నిర్వహణలో పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రకటనను అమలు చేయాల్సిన ఈఎన్సీ అందుకు భిన్నంగా ఎందుకు వ్యవహరించారు? మంత్రికంటే పెద్దవారు ఎవరు ఈ మేరకు ఇచ్చారు? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఈఎన్సీ ఆ పది నిమిషాలు ఎవరితో మాట్లాడారు?

జలసౌధలో ఫిబ్రవరి ఒకటో తేదీన జరిగిన కృష్ణా బోర్డు సమావేశం తర్వాత ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. అనంతరం తెలంగాణ ఈసీ మురళీధరావు మాట్లాడకుండా వెళుతుండటంతో తాజా మీడియా ఆయన్ని ఆపి, తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో ముఖ్య కార్యదర్శితో మాట్లాడి మీడియా బ్రీఫింగ్ ఇస్తానంటూ జలసౌధ రెండో అంతస్తుకు వెళ్లిన ఆయన, తర్వాత వచ్చి మీడియాతో మాట్లాడారు. 'ప్రాజెక్టుల నిర్వహణ, నీటి విడుదల బోర్డు చూస్తుంది. నిర్వహణకు స్టాఫ్ కావాలని బోర్డు అడుగుతోంది. ఆ మేరకు ఉద్యోగులను కేటాయిస్తాం' అని తెలిపారు. అదేరోజు ఎలక్ట్రానిక్ మీడియా, రెండో తేదీన అన్ని పత్రికల్లోనూ ప్రాజెక్టుల అప్పగింత నిజమేనని ఈఎన్సీ చెప్పినట్టుగానే వచ్చింది. రెండో తేదీన నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. మేం ప్రాజెక్టులను అప్పగించేందుకు అంగీకరించలేదు. మీడియానే తప్పుడు ప్రచారం చేస్తున్నదని నిందించారు. మరి.. రాహుల్ బొజ్జా అభిప్రాయం ఇదైతే, ఒకరోజు ముందు రాహుల్ బొజ్జాను కలిసి వచ్చిన తర్వాతనే ఈఎన్సీ మీడియాతో మాట్లాడతానని చెప్పాలా? మాట్లాడి వచ్చిన తర్వాతే 'అంతా బోర్డు చూసుకుంటుంది' అన్నారు కదా? అంటే ఈసీ ఆ రోజు పది నిమిషాలు ముఖ్య కార్యదర్శితోనే మాట్లాడారా? మాట్లాడితే ఇద్దరూ భిన్న ప్రకటనలు ఎలా చేస్తారు? అసలు ఈఎన్సీ మాట్లాడింది ఎవరితో?

అంతా హడావుడి నిమిషాలు

కేంద్ర జలశక్తి శాఖ, కృష్ణా బోర్డు వ్యవహార శైలి కూడా ఈ ఎపిసోడ్‌లో కొంత అనుమానాస్పదంగా ఉందని నిపుణులు అంటున్నారు. గత నెల 17న జరిగిన సమావేశం తర్వాత గతంలో మాదిరిగానే 'ముసాయిదా మినిట్స్ కాపీ'ని తెలుగు చిత్రాలకు పంపాలి. రెండు పరీక్షల అధికారులు తాము సమావేశంలో మాట్లాడిన రీతిన మినిట్స్‌లో ఉందా? అని చూసి, భిన్నంగా ఉంటే అభ్యంతరాలు తెలుపుతూ, వాస్తవాన్ని పొందుపరుస్తూ సమాచారం ఇస్తారు. వీట ని పరిశీలించిన తర్వాతనే తుది మినిట్స్‌ను జారీ చేయాలి. కానీ అలా జరగలేదు. నేరుగా మినిట్స్‌ను పంపితే దానిపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పేందుకు ఏకంగా పది రోజుల

# లక్ష్యం నెరవేరని ఉపాధి.. నేరుగా విడుదలకు డిమాండ్

విజయవాడ, ఉపాధి పనుల కోసం కోట్లలో నిధులు కుమ్మరించినా కూలీలకు చేతినిండా పనులు కల్పిస్తున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని అనేక సర్వేలు వెల్లడించాయి. కొత్తగా చేపట్టే పనులకు ఉపాధిహామీ అధికారులతో పాటు మిగతా శాఖల అధికారులు కలిసి సమన్వయంతో ముందుకు సాగితేనే సత్ఫలితాలు లభిస్తాయి. కేంద్రం, రాష్ట్రాలు వేర్వేరుగా ఆలోచన చేసే బదులు ఉమ్మడిగా ఆలోచన చేసి పథకాలను రూపొందిస్తే ప్రజాధనం వృధాకాకుండా అరికట్టడంతో పాటు అవసరమైన పనులు చేయగలుగుతాం. ఇప్పటికే విద్య, పశువైద్యం, వ్యవసాయం, నీటి పారుదల, పంచాయతీ రాజ్ శాఖల పనులకు పథకంను అనుసంధా నించగా, భవిష్యత్తుల్లో పరిపాలన పరమైన సాధారణ నిధులకు సైతం ఇదే పద్ధతిని అనుసరించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉపాధిహామీ పథకం అక్రమాలకు పుట్టగా తయారైనా, సమన్వయం లేని పథకంగా మారినా కేంద్రం మాత్రం దీనిపై సమీక్ష చేయడం లేదు. కేవలం పేదలకు భృతి కల్పిస్తున్నామని చెప్పి వేలకోట్ల రూపాయలను వృధా చేస్తున్నారు. నిజానికి ఈ పథకాన్ని రాష్ట్రాలకు అనుసంధానం చేసివుంటే బాగుండేది. ఈ పథకం కింద నిధులు, విధులు రాష్ట్రాలకు అప్పగించి, కేంద్రం అజమాయిషీ చేస్తే బాగుండేది. దీంతో గ్రామాల్లో పనులు జరగడంతో పాటు, అభివృద్ధి కనిపించేది. పాధిహామీ పథకంలో భాగంగా వివిధ శాఖల్లో చేపట్టబోయే పనులపై ఆ శాఖ అధికారులకు, ఉపాధిహామీ అధికారులకు సమన్వయం కోసం సంబంధిత శాఖల అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించాలని జిల్లాస్థాయి అధికారులు సూచించారు. ఈ పనులు చేయించేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ పథకాన్నిపూర్తిగా రాష్ట్రాలకే వదిలేసి కేంద్రం నేరుగా నిధులు విడుదల చేస్తే అనుకున్న ఫలితం రాబట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ఉపాధిహామీలో ప్రవేశపెట్టిన వందరోజుల పని కొందరికే పరిమితమవుతోంది. క్షేత్రస్థాయిలో పనులు కల్పించకపోవడంతో అనేక మంది పల్లె ప్రజలు ఇందుకు దూరంగా ఉండాల్సి వస్తోంది. ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరో నెలన్నర మాత్రమే గడువు ఉంది. కానీ మిగిలిపోయిన పనిదినాలు చాలా ఉండటంతో ఈ ఏడాది వందరోజుల పని అసంపూర్తిగానే మిగిలిపోనుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వీటిని సమన్వయం చేసుకుని ముందుకు సాగితే తప్ప పథకం లక్ష్యం నెరవేరదు. గతంలో కుటుంబంలోని అందరు వ్యక్తులు ఈ పనులకు హాజరయ్యేవారు. అప్పట్లో ఈ పనులు తూతూమంత్రంగా చేయడం వల్ల ఆశించిన ఫలితం రాలేకపోయింది. క్రమంగా ఈ పనులపై ప్రభుత్వం నిశితంగా దృష్టి సారిస్తుండటంతో పాటు అనేక పనులకు ఉపాధిహామీని జోడించింది. గ్రామాల్లో చేపడుతున్న దాదాపు అన్ని రకాల పనులు వీటి ద్వారానే చేపడుతుండటం ఈ పథకం ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో హరితహారం,నీరు–చెట్టు, చెరువుల పునరుద్దరణ, మిషన్ కాతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, ఇళ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలు



జరుగుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు అన్ని రాష్ట్రాల్లో సాగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇలాంటి కార్యక్రమా లను ఉపాధితో జోడిస్తే డబ్బు ఆదా కావడంతో పాటు, పనులు జరిగేవి. ఈ కార్యక్రమంపై పుంఖాను పుంఖాలుగా విమర్శలు వస్తున్నా సమీక్షంచడం లేదు. ఇప్పటికే పై శాఖల్లో చేపట్టేందుకు అవసరమైన పనులు, నిధుల వివరాలను వెల్లడించి పనుల ఎంపికకు మార్గదర్శకాలు జారీ చేసింది. క్షేత్రస్థాయిలో అవసరమైన పనులు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరింది. పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల్లో భాగంగా మొదటి ప్రాధాన్యం కింద మూత్రశాలలు, మరుగుదొడ్లు, వంట షెడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసింది. వంటషెడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయనుంది. ఇందులో ఉపాధిహామీ పథకం నుంచి 45 శాతం నిధులు మంజూరు చేస్తుండగా, పనుల అవసరాన్ని బట్టి మిగతా నిధులు సర్వశిక్ష అభియాన్ నుంచి పొందాల్సి ఉంటుంది. ఈ పనులను మండల విద్యాధికారి, పీఆర్ ఏఈల పర్యవేక్షణలో చేపడతారు. పశు సంవర్ధక శాఖలో చేపట్టనున్న పనులకు గ్రామసభ తీర్మానం చేసిన ప్రతిని సంబంధిత మండల పశువైద్యాధికారికి సమర్పించి వారి అనుమతితో పనుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాలి. ఆసక్తి గల రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ, పశువైద్యాధి కారులను సంప్రదించి దరఖాస్తులు చేసు కోవాలి. ప్రభుత్వం కొత్త చేపట్టిన అనుసంధాన పక్రియ విధానంపై కూలీలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించేందుకు గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఐకేపి సౌజన్యంతో సభలు, సమావేశాలు, సదస్సులు నిర్వహించాల్సి ఉంది. చెరువుల పునరుద్దరణకు తెలంగాణ, ఎపిలో కోట్లు ఖర్చు చేస్తున్నారు. నిజానికి ఉపాధిని దీనికి జోడించివుంటే మంచి జరిగేది. ఏ పని చేపట్టినా గ్రామ స్థాయిలో గ్రామసభ నిర్వహించి గ్రామసభ తీర్మానంతో కూడిన ప్రతిని సంబంధిత శాఖ అధికారుల పరిశీలనకు పంపి వారి అనుమతితో నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాలి. అలా కాకుండా రాష్ట్రాల అజమాయిషిలో పక్కాగా ప్లాన్ చేసివుంటే ప్రజాధనం వృధా అయ్యేది కాదు. ఇటు కేంద్ర, అటురాష్ట్ర నిధులు ఆదా అయ్యేవి.

# చెరువుగట్టు జాతరకు ఏర్పాట్లు

హైదారబాద్,ఈ నెల 14 న చెరువుగట్టు జాతర ప్రారంభం అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి వెల్లడించారు. సచివాలయంలో తన ఛాంబర్ లో చెరువుగట్టు బ్రహ్మోత్సవాల నిర్వాహణపై బుధవారం అధికారులతో మంత్రి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించి బ్రహ్మోత్సవాల పోస్టర్, సమాచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండో శ్రీశైలంగా పేరొందిన పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం, చెరువుగట్టు బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామన్నారు. 16న అర్ధరాత్రి కళ్యాణోత్సవం ప్రారంభమై 17న ముగుస్తుందన్నారు. స్వామివారికి అధికారికంగా తలంబ్రాలు సమర్పిస్తామన్నారు. భక్తుల కోసం మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులకుపలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ప్రధాన అర్చకుడు రామలింగేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇడి కేసులో కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

న్యూఢిల్లీ, ఎక్సైజ్ పాలసీ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ ఐదుసార్లు తమ సమన్లను బేఖాతారు చేశారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫిర్యాదుపై ఢిల్లీ రౌస్‌ఎవెన్యూ కోర్టు బుధవారం నాడు ఆదేశాలిచ్చింది. ఫిబ్రవరి 17న హాజరుకావాలంటూ కేజీవ్రాల్‌కు సమన్లు జారీ చేసింది. ఢిల్లీ కోర్టు ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. కోర్టు ఆదేశాలను అధ్యయనం చేస్తున్నామని, చట్ట ప్రకారం చర్చలు తీసుకుంటామని తెలిపింది. చట్టవిరుద్ధంగా ఈడీ ఇచ్చిన ఆదేశాలను కోర్టుకు వివరిస్తామని తెలిపింది. కాగా, అరవింద్ కేజీవ్రాల్ ఇంతవరకూ ఐదుసార్లు ఈడీ సమన్లు ఇచ్చినా గైర్హాజరయ్యారు. 2023 నవంబర్ 2, 2023 డిసెంబర్ 22, 2024 జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2 తేదీల్లో ఈడీ ఈ సమన్లు ఇచ్చింది. కేజీవ్రాల్ గైర్హాజరుపై రౌస్ ఎవెన్యూ కోర్టుకు ఈడీ ఫిర్యాదు చేయడంతో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా ఆ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని కేజీవ్రాల్‌కు తాజా సమన్లు పంపారు. రౌస్ అవెన్యూ కోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో కేజీవ్రాల్ ముందు రెండు ఆప్షన్లు ఉన్నట్టు చెబుతున్నారు. కోర్టు ఆదేశాలను సవాల్ చేయడం కానీ, వ్యక్తిగత హాజరు నుంచి కోర్టును మినహాయింపు కోరడం కానీ చేయాల్సి ఉంటుందని అంటున్నారు.

# నిర్మాణ ఖర్చెంత?

హైదరాబాద్:తెలంగాణ పరిపాలనా సౌధం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన సచివాలయం నిర్మాణం వివాదాస్పదమవుతున్నది. ఆ భవనానికి అయిన ఖర్చు విషయంలో మళ్లీ చర్చోపచర్చలు చోటుచేసుకుంటున్నాయి. అనుమానాలకు తావిస్తున్నాయి. ఈ భారీ నిర్మాణానికి అయిన ఖర్చెంత అంటే ఇతమిద్దంగా ఇంత అని చెప్పలేని పరిస్థితి ఇప్పుడు అధికారవర్గాల్లో కనిపిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక భవనానికి చేసిన వ్యయం విషయంలో అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణలు గతంలోనే ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడివి మరింత బలపడుతున్నాయి.కొత్త సెక్రెటేరియట్ టెండర్లతో సంబంధం లేకుండా కొన్ని పనులు చేశారనే విమర్శలు తాజాగా వస్తున్నాయి. సాధారణంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికార పక్షానికి, ప్రతిపక్షానికి మధ్య భిన్నాభిప్రాయాలు ఉండటం, అరోపణలు, విమర్శలు చేసుకోవడం సహజమే. అయితే ఈ సచివాలయం నిర్మాణం లో జరిగిన కొన్ని పనులకు అసలు టెండర్లే పిలవక పోవడం పాత సర్కారు లోని ఉన్నతాధికారులపై అనుమా నాలకు ఆస్కారం ఇస్తోంది. ప్రధానంగా ఐటీకి సంబంధమైన పనుల విష యంలో వ్యక్తిగత నిర్ణయాలు తీసుకుని అమలుచేశారనే అరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. సచివాల యం సెక్యూరిటీతోపాటు అంతర్గతంగా అవసరమైన ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సంబంధమైన నెట్‌వర్కింగ్ పరికరాలు, సాఫ్ట్‌వేర్, ఇతరాలకు దాదాపు రూ. 300 కోట్లు ఖర్చు చేశారు. నిజానికి ఇది రూ. 50 కోట్ల లోపే ఉంటుందని సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో హవా నడిపిన ఆ అఖిల భారత సర్వీస్ అధికారి ఈవిషయంలో చొరవ చూపి పరికరాలను కొనుగోలు చేశారని బహిరంగంగానే కొందరు రాజకీయ నేతలు విమర్శలు చేస్తున్నారు. నిజానికి ఆ భవనానికి తొలుత వ్యయం రూ.550 కోట్లుగా డీపీఆర్‌లో పేర్కొన్నారు. అందులో జీఎస్టీ మొత్తం కూడా ఉన్నట్టు అప్పట్లో ఆర్అండ్‌బీ అధికారులు సెలవిచ్చారు. ఆ తర్వాత రూ. 611 కోట్లకు అంచనాలు పెంచారు. శంకుస్థాపన చేసిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు భవనానికి సంబంధించి పలు అంశాల్లో సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు పోయారు. సచవాలయ భవనం ప్లాన్ అనేక మార్పులు, చేర్పులకు గురైంది. అప్పటి ముఖ్యమంత్రి, మంత్రులు సలహాలు, సూచనలు వర్కింగ్ ఏజెన్సీ పాటించాల్సి వచ్చింది. చెన్నరుకు చెందిన పొన్ను, ఆస్కార్ ఆర్కిటెక్స్ కంపెనీ సచివాలయాన్ని డిజైన్ చేసింది.షాపూర్జీ–పల్లోంజీ సంస్థ నిర్మించింది. తొలుత 2022 , అక్టోబర్ దసరా పండుగ రోజున సచివాలయాన్ని ప్రారంభించాలని అనుకున్నారు. అయితే నిర్మాణం ఆలస్యం కావడంతో గత ఏడాది ఏప్రిల్ 30 ప్రారంభించారు. మే 30 నుంచి సచివాలయం అధికారికంగా విధుల్లోకి వచ్చింది.

డీపీఆర్‌లో చేర్చని ప్రార్థన మందిరాలు

సచివాలయం చుట్టుతా నిర్మించిన దేవాలయం, మసీదు, చర్చీ ఖర్చు కూడా తొలుత డీపీఆర్‌లో చేర్చలేదని ఆర్అండ్‌బీ చెబుతున్నది. కొత్తగా రోడ్లు సైతం చివరలో వేయాల్సి వచ్చిందనీ, దీంతో సచివాలయం భవన నిర్మాణం ఖర్చు తడిసిమోపెడైందని సమాచారం. ఐటీ ఖర్చును ఆర్అండ్‌బీ బడ్జెట్‌లోనే చూపించాలని ఆ శాఖ కోరినా సంబంధిత అధికారులు తిరస్కరించారని తెలిసింది. ఈనేపథ్యంలో మొత్తం ఖర్చు రూ.1440 కోట్ల దాకా అయినట్టేనని అధికారులు అంటున్నారు. ఇదిలావుండగా సచివాలయంలో ఇప్పటికీ చేయాల్సి పనులు ఇంకా ఉన్నాయి. ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. దాదాపు రూ. 50 కోట్ల మేర పనులు ఇంకా పెండింగ్‌లో ఉండటం గమనార్హం.

తడిసి మోపెడు..

చివరకు మొత్తం భవన నిర్మాణం పూర్తయ్యేనాటికి ఖర్చు రూ.1140 కోట్లకు చేరినట్టు రోడ్లు, భవనాల శాఖ అధికారులు అంటున్నారు. ఇందులో రూ.100 కోట్లు ఫర్నీచర్‌కే ఖర్చు చేయడం గమనార్హం. అలాగే జీఎస్టీ మొత్తం రూ. 100 నుంచి రూ. 150 కోట్లు ఉందని చెబుతున్నారు. కీలకమైన నెట్‌వర్కింగ్ ఖర్చు మాత్రం రూ.300 కోట్లు అయినట్టు తెలిసింది. ఈ నిధులు ఎలాంటి టెండర్లు లేకుండా ఖర్చుపెట్టారు. సచివాలయం ప్రారంభానికి అప్పటి ప్రభుత్వం తొందరపడిందనీ, పనులు పూర్తికాకముందే చేసిందనే వ్యాఖ్యానాలు అప్పట్లోనే వచ్చాయి. టెండర్లు పిలిచే సమయం లేకపోవడంతో కంపెనీల నుంచి నేరుగా కంప్యూటర్లు, ఇతర పరికరాలు కొనాల్సి వచ్చిందని ఐటీ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో అవినీతి జరిగిందని రాజకీయపార్టీలు ఆరోపిస్తున్నాయి.

# రాజకీయంగా పట్టు పెంచుకుంటున్న షర్మిల



అమరావతి,ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ దూకుడు పెంచారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎపి రాజకీయాల్లో తన ప్రత్యేకతను చాటుకునే లా సమస్యలపై నిలదీస్తున్నారు. అందులో అధికార, విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతున్నారు. గత నెలలో పార్టీ బాధ్యతలు చేపట్టిన ఆమె.. ఒకవైపు పార్టీని పరుగులు పెట్టించడంతోపాటు, మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రత్యేక హోదా సహా పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధుల అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రధానికి లేఖ రాశారు. అనంతరం.. ఢిల్లీలోని ఏపీ భవన్ కేంద్రంగా నిరసన కూడా వ్యక్తం చేశారు. ఇక, ఇప్పుడు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలని కోరుతూ..ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనేత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు లేఖలు సంధించారు. వేర్వేరుగా రాసిన ఈ లేఖల్లో విషయం ఒక్కటే అయినా షర్మిల.. రాష్ట్ర సమస్యలను ప్రస్తావించారు. వీటిపై ఇప్పుడే స్పందిం చాలని.. ఎన్నికల వేళ కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని ఆమె సూచించారు. ఏపీ సీఎం జగన్‌కు, టీడీపీ అధినేత చంద్రబాబుకు రాసిన లేఖల్లో షర్మిల.. పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రత్యేక హోదా సహా విభజన హామీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లుగా చేసిన ద్రోహం అసెంబ్లీ వేదికగా చర్చించి హామీలన్నింటినీ వెంటనే అమలు చేసేందుకు అసెంబ్లీలో ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కుల తీర్మానాన్ని వెంటనే ఆమోదించి కేంద్రానికి, రాష్ట్రపతికి పంపాలని సీఎం జగన్‌కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం గడిచిన పదేళ్లలో అటు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో మొదటి ఐదేళ్లు టీడీపీ, ఇప్పుడు వైసీపీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్నా పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీలు ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం, అత్యంత బాధాకరమని షర్మిల పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటులో భాగంగా ప్రత్యేక హోదా సహా పోలవరానికి జాతీయ హోదా వంటి ముఖ్యమైన హామీలు పొందుపరిచారు. కానీ విభజన అనంతరం కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ ఆ హామీలను పూర్తిగా పక్కనపెట్టేసింది. నాడు బీజేపీతో అప్రకటిత పొత్తులో ఉన్న మీ పార్టీ.. ఐదున్నర కోట్ల ప్రజల ఆశలను, ఆశయాలను తీర్చే హామీలను సాధించుకోవడానికి పోరాటం చేయలేదని తన లేఖలో షర్మిల ప్రస్తావించారు. జరిగిన అన్యాయాన్ని సరిచేస్తామనే వాగ్దానంతో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కానీ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడైనా విభజన సమస్యలపై స్పందించాలని షర్మిల సూచించారు. 2014లో అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బీజేపీతో పొత్తులో ఉండి కూడా ప్రత్యేక హోదా సాధించలేకపోయాం. అటు పోలవరం పునరావాసంతో కలిపి వ్యయం భరిస్తూ కేంద్రం కట్టాలని చట్టంలో ఉన్నా నేటికీ ప్రాజెక్టు నిర్మాణం ముందుకు కదలట్లేదు. అయినా విభజన హామీలపై టీడీపీ నిలదీసే ప్రయత్నం చేయడం లేదు. హోదా కావాలని ఒకసారి, హోదా అవసరం లేదని మరోసారి మాట మారుస్తూ ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆశలపై నీళ్లు చల్లిన మీరు ఇప్పటికైనా కళ్లు తెరవాలని టీడీపీ అధినేత చంద్రబాబుకు సూచించారు. విభజన జరిగి పదేళ్లయినా ఇప్పటికీ ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు నైరాశ్యంలో ఉండి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏంటని అల్లాడిపోతున్నారు. తమ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే విభజన హామీల అమలు కోసం ఎదరు చూస్తున్నారు. ఆనాడు సిరి సంపదలు, సంక్షేమం, అభివృద్ధితో పాటు దేశానికే అన్నపూర్ణగా ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం, నేడు అన్నిరంగాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్న విషయాన్ని మీరు గమనిస్తూనే ఉన్నారు. ప్రత్యేక హోదా అన్నిటికీ సంజీవని అని చెప్పిన మీ పార్టీ.. మళ్లీ మాతో కలిసి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పోరు ఉధృతం చెయ్యాలని మేము కోరుకుంటున్నాం అని షర్మిల తెలిపారు. ప్రజల గొంతుకగా, వారి ఆశలకు దర్పణంగా, నిబద్ధతతో విభజన హామీలపై కలిసి పోరాడదామని కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ప్రతిపక్షాలన్నీ ఏకమై, రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రంకోసం నిలబడి, కలబడాలని పిలుపునిస్తున్నాము. అఖిల పక్షాన్ని తీసుకువెళ్లి ఢిల్లీలో మన రాష్ట్ర గళం విప్పాలని ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, ఒత్తిడి తీసుకురావాలని, దీనికోసం మీరు మాతో కలిసిరావాలని విజ్ఞప్తి చేస్తున్నము. దీనికి మీరు చొరవ చూపితే, కాంగ్రెస్ అన్నివిధాలుగా సహకరిస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు తరవాతే మాకు ఏదైనా అని కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేస్తున్నామని షర్మిల పేర్కొన్నారు.

# విశాఖ ఉక్కు..పోలవరం పడకేసినట్లే





విశాఖపట్టణం, ఎన్నికలకు మరో నెల మాత్రమే గడువు ఉంది. ఇప్పటికే రాజధాని రగడ అలాగే ఉండిపోయింది. పోలవరం పూర్తి కాలేదు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. అలాగే రాజధాని లేకుండా కాలం గడిపేశారు. దీనికితోడు విశాఖ ఉక్కు వ్యవహారంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మౌనం వహిస్తోంది. కేంద్రాన్ని నిలదీసే చర్యలకు పూనుకోవడం లేదు. అధికార, విపక్షాలు ఉమ్మడిగా కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నాయి. అందరిదీ అధికార యావ కావడంతో కేంద్రం విషయంలో గట్టిగా పోరాడ లేకపోతున్నారు. ఈ విషయంలో కార్మికులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ప్రజా సంఘాలు, లెఫ్ట్ పార్టీలు మాత్రమే వారికి మద్దతుగా పోరాడుతున్నాయి. కేంద్రం తీరును ఎండగట్టడం లో సిఎం జగన్ ఎందుకనో భయపడుతున్నారు. . విశాఖ ఉక్కుపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సిఎం జగన్ ప్రధాని మోడీకి లేఖ రాసి చేతలు దులుపుకున్నారు. కేంద్రాన్ని ఇలదీసేంత బలం లేదని ఒప్పు కున్నారు. కేంద్రంలో మైనార్టీ ప్రభుత్వం ఉంటే తప్ప మనం నిలదీయలేమని రోక్షంగా అంగీకరించారు. అధికారంలో ఉన్నందున కేంద్రాన్ని నిలువరించే బాధ్యత నుంచి ఆ పార్టీ కూడా తప్పుకోజాలదు. నిజానికి దివంగత రాజశేఖర్ రెడ్డి లాంటివారు ఉండివుంటే ఇలా జరిగేదా అన్న ప్రశ్న వస్తోంది. ప్రధాని మోడీయే కాదు..సోనియాను కూడా ఎదరించే సత్తా ఉన్న నేత దివంతగ వైఎస్ మాత్రమే. ఆయన తనయుడిగా జగగన్ ఆ సత్తా చాటలేకపోతున్నారు. కార్యనిర్వాహక రాజధాని పేరిట విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ పునాదులను మరింత పటిష్ఠం చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విశాఖ స్టీల్ సవాల్ కానుంది. విశాఖకు రాజధానిని తరలిస్తున్నట్లు చెబుతున్న సిఎం జగన్ విశాఖకు మకుటాయమానంగా ఉన్న విశాక ఉక్కు విషయంలో నిర్లిప్త ధోరణిలో ఉన్నారు. అయినా విశాఖకు రాజధాని తరలించలేక పోయారు. ఇప్పటికైనా వివిధ అంశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్రంపై ఒత్తిడి పెంచితేనే జగన్‌పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. కేంద్ర నిర్ణయాన్ని ప్రతిఘటిస్తారా? లేక రాజీ పడిపోతారా? అన్నది తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.. ప్రత్యేక హోదాను అటకెక్కించినట్టుగా విశాఖ ఉక్కు విషయంలో కూడా మౌనంగా ఉండిపోతే జగన్‌కు నష్టమే తప్ప లాభం లేదని గుర్తించాలి. ముఖ్యమంత్రి జగన్ బాటలోనే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కూడా కేంద్ర పెద్దలకు భయపడి విశాఖ ఉక్కు విషయంలో మెతక వైఖరి అవలంబిస్తే టిడిపికి కూడా పుట్టగతులు ఉండవు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల పక్షాన ముందుండి పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా తెలుగుదేశంపై అధికంగా ఉంది. విశాఖ ఉక్కును కాపాడుకోవడానికైనా రాజకీయ పార్టీలు విభేదాలు పక్కనపెట్టి ఉమ్మడి పోరాటాలకు సిద్ధం కావాలి. రాజధాని కూడా లేకుండా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని కోసం రైతులు తమ భూములను త్యాగం చేస్తే, ఇప్పుడు వారిని ఎగతాళి చేస్తున్నారు. రాజధాని అమరావతి అంటే 29 గ్రామాల ప్రజల సమస్యగానే చూస్తున్నారు. అలాగే అదేదో చంద్రబాబు భూ సమస్యగా చూస్తున్నారు. దీంతోపాటు కేంద్రంతో ఢీకొనలేని స్థితిలో సిఎం జగన్ ఉన్నారు. రాజధాని ఉన్నా లేకపోయినా ఒక్కటే అన్న ధోరణి కనిపిస్తోంది. దీంతో అమరావతి అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారింది. భూములిచ్చిన రైతులు చేస్తున్న పోరాటం అధికార పార్టీని కదిలించలేక పోతోంది. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా రాజధాని వ్యవహారం తమది కాదన్నట్లుగా ఉ దాసీనంగా ఉంటున్నారు. అమరావతి తర్వాత పోలవరం ప్రాజెక్టు కూడా ఈ జాబితాలో చేరిపోయింది. పూర్తిస్థాయిలో రిజర్వాయర్ నిర్మించడానికి అవసరమైన నిధులు ఇవ్వడానికి కేంద్రం ససేమిరా అంటున్నా, రాష్ట్ర ప్రభుత్వం కూడా నోరెత్తలేక పోతోంది. మొన్నటి బడ్జెట్‌లో సవరించిన అంచనాలపై మాటమాత్రంగా అయినా ప్రస్తావించలేదు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం అని చెప్పు కోవడమే తప్ప నేతలు అలా భావిస్తున్నట్టుగా లేదు. అమరావతికి, పోలవరానికి పట్టిన గతి తెలిసి కూడా ప్రజల్లో కనీసం చైతన్యం లేకపోవడాన్ని గమనించిన కేంద్రం ఇప్పుడు విభజన హామీలపై పెద్దగా స్పందించడం లేదు. బీజేపీ నాయకులకు కూడా ప్రధాన సమస్యలపై కేంద్రంతో పోరాడే ధైర్యం చాలడం లేదు. త్యాగాల పునాదుల మీద నిర్మించిన విశాఖ ఉక్కును అమ్మేస్తామని చెబుతున్నా బిజెపి నేతలు నోరు మెదపడం లేదు. కేందప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విశాఖ ఉక్కు ఉద్యోగులు, వివిధ కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్నా పట్టించుకోవడం లేదు. జనసేన సహకారంతో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబు సవాలు విసురుతున్న తరుణంలో ఈ మూడు ప్రధాన సమస్యలపై ఎలాంటి వైఖరి తీసుకోబోతున్నారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్య ఉంది.

# షర్మిల రాకతో మీరు షేక్ ..అందుకే మాపై నిందలు



హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం కూలిపోతుందని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మరోమారు తీవ్రంగా మండిపడ్డారు. మీకున్న రాజకీయ తెలివి ఎంతో అర్థమవుతోంది. చార్టెడ్ అకౌంటెంట్ టు పొలిటికల్ లీడర్.. జగన్ కు సలహాదారుగా ఉన్నట్లు ఉండి.. పొలిటికల్ లీడర్ గా మారిన లెక్క ప్రభుత్వాలు మారవు మిత్రమా. వైఎస్ షర్మిల ఏపీకి వచ్చి కాంగ్రెస్ ను బలోపేతం చేయడం అనేది మీకు నచ్చకపోవచ్చు. అందుకని కాంగ్రెస్ మీద అక్కసు వెళ్లబోసుకుంటున్నారేమో? రేపు రాజకీయంగా మీకు ఏ విధంగా సమాధానం చెప్పాలో అదే విధంగా కాంగ్రెస్ చెబుతుంది. కేసీఆర్ తో అంటకాగుతున్న మీరు.. మీ అక్కసు వెళ్లగక్కడం అనేది దేనికి సంకేతమో ఆలోచించుకోవాలని సలహా ఇచ్చారు. ÷ూజ్యసభలో కాంగ్రెస్ పార్టీని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను అద్దంకి దయాకర్ తీవ్రంగా ఖండించారు. విజయసాయిరెడ్డి విమర్శలకు ఆయన ఘాటుగా బదులిచ్చారు. తెలంగాణ ప్రభుత్వంపై మీకు ఇంత అక్కసు ఎందుకు? అంటూ ఎదురుదాడికి దిగారు. రాజకీయ అజ్ఞాని అంటూ విజయసాయిరెడ్డిపై మాటల దాడి చేశారు. తెలంగాణ ప్రభుత్వం మీద కామెంట్ చేయడం ప్రతొక్కరికి పరిపాటిగా మారింది. మొన్న ఒకరు, నిన్న ఒకరు, నేడు ఒకరు అన్నట్లుగా కామెంట్ చేస్తున్నారు. పార్లమెంట్ సాక్షిగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడిన మాటలు చూస్తే ఒక రాజకీయ అజ్ఞానిలా కనిపించారు. ఆయన పెద్దల సభకు ఏ విధంగా ప్రాతినిధ్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇంత అక్కసు తెలంగాణ ప్రభుత్వం మీద ఎందుకు? మోదీ ప్రాపకం పొందాలి అనుకుంటే, మోదీ దగ్గర మార్కులు ఎక్కువ వేసుకోవాలి అనుకుంటే, ఏర్పడ్డ ప్రభుత్వాలను కూలగొడతామని చెప్పి నిండు సభలో మాట్లాడటమా అని ప్రశ్నించారు.

# డ్రోన్ పైలట్లకు అత్యాధునిక శిక్షణ



హైదరాబాద్, ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్.ఎన్.రెడ్డి, ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజుతో పాటు ఎన్.ఆర్.ఎస్.సీ డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా డ్రోన్ పైలెటింగ్, డ్రోన్ డేటా మేనేజ్ మెంట్, డేటా అనాలసిస్ పై ట్రైనింగ్ నిర్వహిస్తారు. ఎన్.ఆర్.ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమీలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు డేటా అనాలసిస్, డేటా ప్రాసెసింగ్, మ్యాపింగ్ పై 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందని, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారని, కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణను ఇవ్వాలని సీఎం సూచించారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ఈ శిక్షణ కోర్సు నిర్వహిస్తోందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు సీఎంను అభినందించారు. శాటిలైట్, రిమోట్ సెన్సింగ్, అంతరిక్ష వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్.ఆర్.ఎస్సీ డ్రోన్ టెక్నాలజీని మరింత సాంకేతికంగా వినియోగించుకునేందుకు ఈ శిక్షణలో భాగస్వామ్యం పంచుకుంటుందని అన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సేవలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణనిస్తున్నామని, అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి డ్రోన్ పోర్టు ఏర్పాటుకు ఎంత స్థలం అవసరం.. ఏమేం నిర్మాణాలు చేపడుతారని ఆరా తీశారు. పైలెట్ల శిక్షణతో పాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాల స్థలాన్ని ఫార్మా సిటీ వైపున ఉన్న స్థలాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఏవియేషన్ నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని జోన్లో ఈ స్థలం కేటాయించాలని సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో డ్రోన్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకుయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలావుంటే వరంగల్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పాడైన పాత రన్-వేలను కొత్తగా నిర్మించటంతో పాటు అక్కడి నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. అడ్డంకులేమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం, భద్రాచలం పరిసర ప్రాంతంలోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అక్కడున్నఅవకాశాలను పరిశీలించి ఎయిర్ పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు.

# గుడ్ న్యూస్...



హైదరాబాద్ : యుద్ధ ప్రాతిపదికన ఖాళీ పోస్టుల భర్తకు చర్యలు తీసుకుంటున్నామని, అభ్యర్థులు పరీక్షల గురించి ఆలోచించకుండా సన్నద్ధం కావాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నెక్లెస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రం వద్ద నిర్వహించిన సింగరేణి మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సింగరేణిలోని 441 మంది కారుణ్యాక ప్రాతలు అందచేశారు. తమది ప్రజాప్రభుత్వమని, ఒక్కో సమస్య పరిష్కరించుకుంటూ ముందుకు పోతోందన్నారు. ఒక కుటుంబంలో నలుగురి ఉద్యోగాలు ఊడగొడితే 441 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈ ప్రక్రియ ఇంతటితో ఆగదని 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రేస్ ప్రభుత్వం తీసుకుంది.రానున్న 15రోజుల్లో 15 వేల పోలీసుల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. త్వరలో 64 కొత్త ఖాళీలతో గ్రూప్ -1 నోటిఫికేషన్ కూడా జారీ చేస్తామన్నారు. రాష్టంలోని 30 లక్షల మంది నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల కోసం అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సింగరేణి సంస్థను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికుల పాత్రను ఎవరూ తగ్గించలేరని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు తెలంగాణ సాధనలో వైఫల్యం చెందిన కార్మికులు రాష్టం కోసం అనేక పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు గత రాష్ట ప్రభుత్వం సింగరేణిని ఖాయిలా పడేలా చేసిందని ఆయన అన్నారు. కేంరద్రం కూడా సింగరేణి సంస్థ అనేక అడ్డంకులు సృష్టించింది. గత ఎన్నికల్లో సింగరేణి ప్రాంతం కాంగ్రెస్ కు అండగా నిలిచి ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు వేలాది ఓట్ల మెజారిటీ రావడం వెనుక సింగరేణి కార్మికుల కృషి ఉంటుందని ఆయన చెప్పారు. పదేళ్ల అధికారంలో వున్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘానికి సింగరేణి ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సిఎం అన్నారు. సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వబడిన ఇటివలే తనకు సూచనగా ఆయన స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించే అంశంపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు.కారుణ్య నియామకాల సడలింపు వయస్సు కూడా ఉన్నట్లు గుర్తించారు. అనంతరం డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి కాలరీస్ నుఇందిరమ్మ కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుంటుందని,ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులతో మానవీయంగా నిర్వహిస్తుందన్నారు. . బొగ్గు బావులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్ర గత ప్రభుత్వం చేసిందని,సింగరేణి సంస్థలో 1.05 లక్షల ఉద్యోగాలను గత పాలకులు 42 వేలకు కుదించారని ఈ ఎన్నికల్లో తిరిగి వాళ్లే గెలిచి ఉంటే ఐదు వేల కుదించేవారేమో అంటూ ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమని మీ ఉద్యోగాల కోసం మీరు కాంగ్రెస్ ను గెలిపించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సింగరేణి కాలరీస్ సంస్థను గత ప్రభుత్వం తమ రాజకీయాలకు, స్వలాభం కోసం వాడుకలో ఉందని,పది సంవత్సరాలు ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని ఆయన ప్రభుత్వం.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం రాగానే పారదర్శకంగా నియామకాలు చేపట్టామని అందులో భాగంగానే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా

# బిజెపి,బిఆర్‌ఎస్‌ల మధ్య లోపాయకారి ఒప్పందం



న్యూఢిల్లీ,బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయకారి ఒప్పందం కారణంగానే తాను బిఆర్ఎస్‌ను వీడడి కాంగ్రెస్‌లో చేరానని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ అన్నారు. ఈ రెండు పార్టీల మధ్య రాజకీయ అవగాహన ఉందన్నారు. అంతర్గతంగా ఏ రకంగా ఒప్పందాలు జరుగుతున్నాయో రానున్న కాలంలో మీడియా మిత్రులు, అందరూ గమనిస్తారని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ అన్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్నటువంటి రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్ గెలిచే స్థానాలలో బీజేపీ అంతర్గతంగా మద్దతు ఇస్తుందని... అలాగే బీజేపీ గెలిచే స్థానాలలో బీఆర్ఎస్ అంతర్గతంగా మద్దతు ఇస్తుందని భావిస్తున్నానని అన్నారు. తాను పార్టీ మారడానికి కారణాలు ముందే వివరించానని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఎంపీ సమాధానం ఇచ్చారు. తన నియోజకవర్గానికి సేవ చేయడం కోసం 18 ఏళ్ల సర్వీస్ వుండగానే రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని వెంకటేష్ తెలిపారు. తొలుత కాంగ్రెస్‌లో చేరి చెన్నూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయానని, తర్వాత టీఆర్ఎస్ నుంచి పెద్దపల్లి ఎంపీగా గెలిచానని చెప్పారు. ఈరోజు బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న పరిణామాల కారణంగా ఆ పార్టీకి రాజీనామా చేశానన్నారు. పెద్దపల్లి ఎంపీగా రాష్ట్ర సమస్యలపై గళం బలంగా వినిపించానని, ఐదేళు బీజేపీతో యుద్ధం చేసిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అదే పార్టీతో చేతులు కలపడం తనకు నచ్చలేదని.. బాధించిందన్నారు. అందుకే తనకు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. దేశాన్ని జాతి, మతం, కులం ఆధారంగా విభజిస్తున్న బీజేపీని వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో వంటి కార్యక్రమాలు తనను ప్రేరేపించాయని వెంకటేష్ తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com